




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 10 | సంచిక 50 | కర్నూలు | శుక్రవారం 14 మార్చి 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi








## ప్రమాదంలో 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్:రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ మార్చి 13 (శ్రీచక్ర) పశ్నపత్రాల లీక్‌లపై కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మరోసారి స్పందించారు. ఈ లీక్‌ల కారణంగా కష్టపడి చదివే విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. దీనిపై పోరాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు కలిపి రావాలని పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేశారు. ' ప్రశ్నాపత్రాల లీకులతో 6 రాష్ట్రాల్లోని 85 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడింది. వీటి కారణంగా కష్టపడి చదివే పిల్లలతో పాటు వారి కుటుంబాలు ఒత్తిడికి గురవుతున్నాయి. వారి కష్టానికి తగిన ఫలితం అందడం లేదు.దీనివల్ల కష్టపడి పనిచేయడం కంటే నిజాయితీగా లేకపోవడమే మంచిదనే తప్పుడు సందేశం భవిష్యత్తు తరాలకు వెళ్తుంది. అది ఆమోద యోగ్యం కాదు. నీట్ పేపర్ లీక్ దేశాన్ని కుదిపేసి ఏడాది కూడా కాలేదు. దీనిపై మేము పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేశాం. ప్రధాని మోడీ నేతృత్వం లోనిప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త చట్టం లీకులను అడ్డుకోలేక పోయింది. అది వారి వైఫల్యానికి నిదర్శనం. అన్ని రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు విభేదాలు పక్కన పెట్టి దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అప్పుడే వీటిని అరికట్టగలం. ఈ పరీక్షలు మన పిల్లల హక్కు. రక్షించాలి. " అని రాహుల్ రాసుకొచ్చారు. పేపర్ లీక్‌లపై ఓ వార్తా సంస్థ రాసిన కథనాన్ని ప్రస్తావిస్తూ ఈ పోస్ట్ చేశారు.

# విద్యుత్ సంస్కరణలను గాడిలో పెట్టా

**ప్రపంచబ్యాంక్ జీతగాడని ఎదదేవా చేసారు**
**అయినా ముందుచూపుతో మిగులు విద్యుత్ సాధించా**
**సోలార్ విద్యుత్‌తో మిగులు విద్యుత్ సాధించేలా ప్రణాళిక**
**విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం చంద్రబాబు**



అమరావతి,మార్చి13(శ్రీచక్ర) ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ వినియోగం అన్నది అభివృద్ధికి సూచిక అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. 2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజనా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు.గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉ ంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యూసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు.

## పేదలకు టిడ్కో ఇళ్లు కేటాయించండి

**అసెంబ్లీలో ప్రస్తావించిన పలువురు సభ్యులు**
**7లక్షలకు పైగా టిడ్కో ఇళ్లకు మంజూరు ఇచ్చామన్న నారాయణ**

అమరావతి,మార్చి13 (శ్రీచక్ర) : టిడ్కో ఇళ్లపై అసెంబ్లీ వేదికగా మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు .. అసెంబ్లీలో టిడ్కో ఇళ్లపై క్వశ్చన్ అవర్‌లో సభ్యులు ప్రశ్నలు వేశారు.. బ్యాంక్ లోన్ కట్టలేక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారన్న ఆవేదిన వ్యక్తం చేశారు సభ్యులు మాధవి రెడ్డి.. కొండబాబు.. సింధూర రెడ్డి.. జోగేశ్వర రావు.. లబ్దిదారులకు వెంటనే టిడ్కో ఇళ్లు ఇవ్వాలని సభ్యులు కోరారు.. వడ్డీలు కట్టలేక.. అటు అద్దె ఇళ్లల్లో ఉండలేక ఇబ్బందులు పరిష్కరించాలని కోరారు.. ఇక, సభ్యుల ప్రశ్నలకు సమాధానమిచ్చిన మంత్రి నారాయణ.. టిడ్కో ఇళ్లపై క్లారిటీ ఇచ్చారు. 7 లక్షలకు పైగా ఇళ్లు టిడ్కోలో మంజూరు అయ్యాయి. 4 లక్షలకు పైగా ఇళ్లకు టెండర్లు పిలిచాం.. వాటిలో గత ప్రభుత్వం కొన్ని ఇళ్లు రద్దు చేసిందని మండిపడ్డారు మంత్రి నారాయణ.. కేవలం గత ప్రభుత్వం 57 వేల ఇళ్ల నిర్మాణం చేసింది.. టిడ్కో ఇళ్లలో మంచి సౌకర్యాలు ఉన్నాయి. రోడ్లు. పార్కులు. స్కూళ్లు.. షాపింగ్ కాంప్లెక్స్ ఇలా అన్ని సౌకర్యాలు ఉ న్నాయి. అప్పట్లో సీఎం చంద్రబాబు టిడ్కో ఇళ్ల దగ్గర ఎకనామిక్ ఆక్టివిటీ ఉండాలన్నారు.. 2 ఎకరాలు టిడ్కో ఇళ్ల కాంప్లెక్స్ దగ్గర ఉంచితే అది కూడా గత ప్రభుత్వం దుర్వినియోగం లోన్ తీసుకున్నారు. 77 వేల మందిపై గత ప్రభుత్వం లోన్ తీసుకుని ఇళ్లు ఇవ్వలేదు.. ప్రస్తుతం ప్రభుత్వం 140 కోట్లు బాంక్ లోన్ కట్టాలి. కొన్ని ఇళ్లను రద్దు చేసి వేరేవారికి గత ప్రభుత్వం ఇచ్చింది. వీటికి సంబంధించి కూడా మార్పులు చేస్తాం అని మంత్రి నారాయణ అన్నారు..

# తప్పు చేయాలంటే గుండెల్లో దడ పుట్టాలి

**ఆంధ్రావర్సిటీ అక్రమాలపై విచారణకు ఆదేశించాం**
**అసెంబ్లీలో గత విసి అక్రమాలపై సభ్యులు ప్రశ్నలు**
**పూర్తిస్థాయి విచారణ చేపట్టామని లోకేశ్ హామీ**




అమరావతి,మార్చి13 (శ్రీచక్ర) : వర్సిటీల్లో తప్పు చేయాలంటేనే భయపడేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అక్రమాలపై అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో చర్చ జరిగింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక అక్రమాలు జరిగాయని తెదేపా, భాజపా, జనసేన ఎమ్మెల్యేలు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ అంశంపై తెదేపా ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాస్, వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మంత్రి లోకేశ్ వారికి సమాధానమిచ్చారు. ఏయూలో అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. ఇన్‌ఛార్జ్ వీసీ ఇప్పటికే విచారణకు ఆదేశించారన్నారు. ఆ విచారణ నివేదిక రాగానే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు అవుతున్నా ఇంకా ఉపేక్షించడం తగదన్నారు. నిర్దిష్ట కాలపరిమితితో విచారణను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మరో ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. గతంలో వీసీగా పనిచేసిన ప్రసాదరెడ్డి వైకాపా అధ్యక్షుడి తరహాలో వ్యవహరించారని ఆరోపించారు. ఎంతో పేరున్న ఏయూను రాజకీయ వేదికలా ఆయన మార్చారని ఆక్షేపించారు. ఇతర వర్సిటీల ప్రక్షాళన కూడా జరగాలని జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ అంటే అందరికీ ఒక సెంటిమెంటుతో కూడుకున్నదని, బ్యాంక్ ఆఫ్ అమెరికా ఛైర్మన్, జిఎమ్మార్ అధినేత ఏయూలో చదువుకుని వచ్చిన వారేనని, ఏయూ ప్రపంచంలోనే టాప్ 100లో ఉ ండాలని సిఎం చంద్రబాబు భావించారని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తర సమయంలో ఆయన మాట్లాడుతూ.. ఏయూ టాప్‌లో ఉండాలనే ఉద్దేశంతో ఐఐటి కరఖ్ పూర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌ను ఏయూ వీసీగా నియమించామన్నారు. మాజీ సిఎం జగన్ విశాఖపట్నం వస్తే పిల్లలను రోడ్డుపైకి తెచ్చి స్వాగతం పలికించుకునేవారని, రూసా గ్రాంట్స్, ఇస్రో గ్రాంట్‌ను దుర్వినియోగం చేశారని మంత్రి లోకేష్ విమర్శించారు. మాజీ వీసీ ప్రసాదరెడ్డి రూలింగ్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేశారని అన్నారు. దీనిపై ఇన్చార్జి వీసీ ఒక కమిటీని నియమించారని తెలిపారు. విజిలెన్స్ అకౌంట్ కూడా వేశామన్నారు. సభ డిమాండ్ మేరకు కమిటీ విచారణ జరిపి 60 రోజుల్లో రిపోర్టు ఇవ్వాలని మంత్రి లోకేష్ కమిటీని ఆదేశించారు. ఇంకోసారి పొరపాటు చేయాలంటే బయపడేటట్టు చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆంధ్రా యూనివర్సిటీ ప్రమాణాలను పెంచి గతవైభవం తీసుకువస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఏయూ మాజీ వీసీ ప్రసాద్ రెడ్డిపై ఉన్న ఆరోపణల విషయంలో ఇంత వరకూ ఎలాంటి చర్యలు తీసుకోలేదని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఫండ్స్ డైవర్సన్, అక్రమ నియామకాలతో ఏయూను రాజకీయ కార్యాలయంగా ఎలా మార్చారో అందరికి తెలుసునని అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీ 1926లో స్థాపించబడిం దని, తాను కూడా యూనివర్సిటీ పూర్వవిద్యార్థినని చెప్పారు. సెనేట్ హాలులో రాజకీయ నాయకుల పుట్టిన రోజు పార్టీలు చేశారని, అడ్మినిస్ట్రేషన్ మ్యాన్యువల్లో ఉన్నట్లు ఆయన ఫాలో అవ్వలేదని, ఇష్టానుసారం అపాయింట్మెంట్ ఇచ్చారని శ్రీనివాసరావు అన్నారు. అతనిని ప్రైవేటు కాలేజీల నుండి తెచ్చి అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా జగన్ నియమించారని, కొలిగ్స్ ఎవ్వరయినా లేట్‌గా వస్తే వారికి రూ. 25వేల్ను ఫైన్ వేసేవారని అన్నారు. గతంలో గ్రాడ్యూఏట్ ఎమ్మెల్సి ఎన్నికలు అవుతుంటే ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో దసపల్లా హోటల్‌లో మీటింగ్ పెట్టారని అన్నారు. దీనిపై కూడా విచారణ చేయాలన్నారు.

## చరిత్ర సృష్టించే విధంగా జనసేన ఆవిర్భావసభ..

పిఠాపురం, మార్చి 14(శ్రీచక్ర) ,జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పిఠాపురం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్, ఉదయ శ్రీనివాస్ పర్యవేక్షణలో 10 లక్షల మంది హాజరుకానున్నారు.ఆ జిల్లాలో ఓ పార్టీకి సంబంధించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. ఘనంగా నిర్వహించేందుకు ఆ పార్టీ సిద్ధమవుతోంది. ఇప్పటికే రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఆ నేత ప్రత్యేక గుర్తింపు పొందడంతో అధికారం వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా జరగబోయే.. ఆవిర్భావ వేడుకలు ఆయనకు విజయం అందించిన నియోజకవర్గంలో చేయాలని కంకణం కట్టుకున్నారు. దీంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక మంత్రి, ఒక ఎంపీ, జిల్లా స్థాయి పోలీస్ అధికారుల పర్యవేక్షణలో కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడానికి ప్రధాన కారణమైన జనసేన పార్టీ అది. ప్రస్తుతం ఆ పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గా గతంలో పరిస్థితి ఎలా ఉ న్నా ప్రస్తుతం అధికారంలో ఉన్న తర్వాత తొలి జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ ఆవిర్భావ దినోత్సవం ఏ రాజధాని ప్రాంతంలో కాకుండా ఆయనకు పెద్ద ఎత్తున గెలుపునిచ్చిన పిఠాపురం నియోజకవర్గంలో చేసేందుకు ఏర్పాట్లు జరిగిపోతున్నాయి.

## త్రిబుల్‌ఎక్స్ సోప్స్ అధినేత మృతి

గుంటూరు మార్చ్ 13 (శ్రీచక్ర) తమిళనాడు నుంచి గుంటూరు వచ్చి త్రిబుల్‌ఎక్స్ సోప్ అనే వ్యాపార సంస్థ ప్రారంభించి అంచలంచెలుగా గుంటూరు నగరంలో ఎదిగి ఎంతోమందికి తన సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించి ఎన్నో దైవ,ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వితరణ చేసిన మానవతవాది, పరోపకారి, సామాజిక సేవకులు స్నేహశీలి మాణిక్వేల్ గురువారం కన్ను మూస్యారు.అనారోగ్యంతో చికిత్స పొందుతూ వైద్యశాలలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అరండల్ పేట లో ఉన్న ఆయన స్వగృహంలో మాణిక్వేల్ దేహాన్నితీసుకు వచ్చారు.నలభై సంవత్సరాల క్రితం జీవనోపాధిని వెతుక్కుంటూ ఒక యువకుడు, తన జన్మస్థలం తమిళనాడులోని టుటికోరిన్ నుండి గుంటూరుకు రూ.250 డబ్బు 5 డిటర్జెంట్ సబ్బుల కేసులతో ఇంటింటికీ తిరుగుతూ డిటర్జెంట్ సోప్ వెండర్‌గా తన వృత్తిని ప్రారంభించాడు. చిన్న సబ్బు తయారీదారు కావాలనే తన జీవిత ఆశయంలో చాలా అడ్డంకులను అధిగమించాడు.కష్టం తో పాటు



అదృష్టం కలసి వచ్చి చివరకు గుంటూరు లాంటి పోటీ ప్రపంచంలో నిలబడ్డాడు. కఠినమైన మార్కెటింగ్ పోటీలో చిన్న చేతితో తయారు చేసిన తయారీ యూనిట్‌ని స్థాపించడం ద్వారా చిత్తశుద్ధితో తన లక్ష్యాన్ని సాధించాడు.

# సంపాదకీయం

## మారుతోన్న చైనా.... కాళ్ల బేరానికి

చైనా దేశం టోన్ మార్చింది. అంతర్జాతీయంగా భారత్‌కు పెరుగుతున్న పరపతి ఒకవైపు.. ప్రపంచంలో చైనా ఒంటరిగా మారుతుండటం మరోవైపు.. ఇక, ట్రంప్ చేసే టారిఫ్ వార్‌కి చైనా మార్కెట్లో ముచ్చెమటలు పడుతున్నాయి. భారత్‌లాగా దౌత్యం నేర్చుకోని డ్రాగన్ కంట్రీ.. పొగర్ని తగ్గించుకొని కలిసిపోదామనే పాట పాడుతోంది. ఆర్థికంగా భారత్ పరుగులుపెడుతుంటే.. అనుకున్న లక్ష్యాలు చేరుకోలేక చైనా నానాపాట్లూ పడుతుంది. చిన్నా చితకా దేశాలకు అప్పులిచ్చి, వాళ్లను తన గుప్పెట్లోకి లాగాలనుకున్న డ్రాగన్ కంట్రీ.. అంతర్జాతీయంగా అభాసుపాలయ్యింది. స్వదేశంలో సవాలక్షా సమస్యలతో సతమతమవుతోంది. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను నమ్ముకుంటే తీవ్రవాదం తప్ప తిరిగొచ్చేది ఏమీ లేదని అర్థమయ్యింది. ఇప్పుడు చైనాకున్న ఒకే ఒక్క దారి.. భారత్‌తో రాజీ పడటమే. అమెరికా వేసే టారిఫ్ బరువులు తట్టుకోవాలంటే.. భారత్ లాంటి భాగస్వామ్యం అత్యవసరం అయ్యింది. బ్రిక్స్ వేదిక ఎలాగూ ఉంది కాబట్టి భారత్‌తో బంధం పెంచుకోవాలని అనుకుంటుంది. చైనా-భారత్‌లు ఒకదానికి ఒకటి అతిపెద్ద పొరుగు దేశాలనీ.. రెండు దేశాలూ ఒకరి విజయానికి ఒకరు దోహదపడే విధంగా భాగస్వాములుగా ఉండాలని చైనా ఎల్లప్పుడూ నమ్ముతున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వెల్లడించారు. అందుకే, డ్రాగన్-ఎలిఫాంట్‌లు కలిసి సహకారించుకోవాలని అన్నారు. అయితే, వాంగ్ కేవలం మంత్రి మాత్రమే కాదు, చైనాలో అతిపెద్ద, అధికార పార్టీ అయిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనాకు పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా వాంగ్ ఉన్నారు. కాబట్టి, ఆయన మాట కచ్చితంగా చైనా అధ్యక్షుడి మాటతో సమానంగానే పరిగణించాల్సి ఉంటుంది. అందుకే, గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన దేశాలుగా ఉన్న భారత్-చైనాల సాంగత్యం స్ట్రాంగ్ అవ్వాలని కోరారు. ఇక, గ్లోబల్ సౌత్‌లో ఆధిపత్యం, అధికార రాజకీయాలు వంటివి లేకుండా ఇరు దేశాలు బాధ్యతగా వ్యవహరించాలని పిలునిచ్చారు. రెండు దేశాల చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడమే కాకుండా అంతర్జాతీయ సంబంధాలను నియంత్రించే ప్రాథమిక నిబంధనలను కూడా నిలబెట్టాలని మంత్రి వాంగ్ ఆశించారు. చైనా-భారత్‌లు చేతులు కలిపితే.. అంతర్జాతీయ సంబంధాలలో గొప్ప ప్రజాస్వామ్యానికి ప్రాతినిధులుగా ఉంటామనీ.. గ్లోబల్ సౌత్‌ని బలంగా మార్చుకోడానికి అవకాశాలు బాగా మెరుగుపడతాయని అన్నారు. అయితే, చైనా మంత్రి వాంగ్ చెప్పిన మాటల్లో.. అభివృద్ధి చెందుతున్న రెండు అతిపెద్ద దేశాలుగా.. చైనా-భారత్‌లు ఒకరినొకరు తగ్గించుకునే బదులు ఒకరినొకరు సహకరించుకుందామనే ధోరణి కనిపిస్తోంది. అలాగే, ఒకరినొకరు రక్షించుకోవడానికి బదులుగా ఒకరితో ఒకరు కలిసి పనిచేయాలనే అభిప్రాయం ఉంది. చైనా తన అవసరం కోసం ఎంత ఆత్రుత పడుతుందంటే.. ఇటీవల వరకూ రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమైన సరిహద్దు వివాదాలను ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టొద్దని కోరుతోంది. ఇలాంటి చిన్న చిన్న అంశాలు రెండు దేశాల మధ్య దౌత్యాన్ని మొత్తంగా ప్రభావితం చేయకూడదని అంటోంది. ఈ క్రమంలో.. భారత్-చైనాలు రెండూ పురాతన నాగరికతలని చెబుతూ చారిత్రక సారుప్యతను కూడా తెరమీదకు తీసుకొస్తుంది. అందుకే, న్యాయమైన పరిష్కారం కోసం సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కొనసాగించడానికి రెండు దేశాలకు తగినంత జ్ఞానం, సామర్థ్యం ఉన్నాయంటూ చైనా మైత్రి మంత్రం చదువుతోంది. తూర్పు లడఖ్‌లో సైనిక విరమణ ప్రక్రియను పూర్తి చేయడానికి రెండు దేశాలు ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయితే, ముందుగా భారత్ దీనిపై స్పందించింది. చైనాతో సంబంధాలను నార్మలైజ్ చేయడం కోసం జాగ్రత్తగా నడవాలని కోరుకుంది. అలాగే, ఇటీవల, చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌తో జరిగిన సమావేశంలో, భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఇందులో, ఇరుదేశాల మధ్య సంబంధాల్లో పరస్పర విశ్వాసాన్ని పునరుద్ధరించాలనీ.. సరిహద్దు శాంతిని సంయుక్తంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. అమెరికాకు చైనాకు మధ్య టారిఫ్‌ల చిచ్చు రాజుకుంది. దీనితో, అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు పెరిగాయి. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా వస్తువులపై 20% సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించారు. దీనికి ప్రతిస్పందనగా చైనా.. అమెరికా దిగుమతులపై ప్రతి-సుంకాలను విధించింది. ఈ చర్య ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధానికి కారణం అయ్యింది. అమెరికా సుంకాలు ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను ఉల్లంఘిస్తున్నాయని చైనా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆరోపించింది. అమెరికా-చైనాల మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ, పరిష్కారం కోసం ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. రాబోయే రోజుల్లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రెసిడెంట్ ట్రంప్ మాట్లాడే అవకాశం ఉంది. ఇద్దరు నాయకులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరే ఒప్పందంపై చర్చలు జరపుతారనే అంచాలు ఉన్నాయి. ఇవి వాణిజ్య ఉద్రిక్తతలను తగ్గించగలవని, ఆర్థిక అంతరాయాలను నివారించవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈ వాణిజ్య యుద్ధం ప్రభావం అంతకుమించింది. అందుకే.. ట్రంప్ టారిఫ్‌లపై మండిపడిన చైనా.. "అమెరికా యుద్ధం కోరుకుంటే అది టారిఫ్ వార్ అయినా, ట్రేడ్ వార్ అయినా, లేదా మరే ఇతర యుద్ధమైనా.. మేము తుది వరకు పోరాడేందుకు సిద్ధం" అని చైనా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. రెండు దేశాలు ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అమెరికా దిగుమతులపై చైనా విధించే సుంకాలు.. అమెరికన్ వ్యాపారాలు, వినియోగదారులను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

# జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులు, ప్రతిపాదించిన ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వండి

**నీటి విడుదల లో అక్రమాలకు పాల్పడకుండా పర్యవేక్షణ చేయాలి**
**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**





కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టుల వివరాలతో పాటు ప్రతిపాదించిన ప్రాజెక్టులపై సమగ్ర నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని నీటి పారుదల ప్రాజెక్టుల పరిస్థితిపై జిల్లా కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా సుంకేసుల జలాశయం, గాజులదిన్నె ప్రాజెక్ట్, పందికోన రిజర్వాయర్, కృష్ణగిరి రిజర్వాయర్, హంద్రీనీవా విస్తరణ పనులు, పులికనుమ రిజర్వాయర్, 68 ట్యాంకులు నింపడం, గుండ్రేవుల రిజర్వాయర్ గురించి కలెక్టర్ జలవనరుల శాఖ అధికారులతో చర్చించారు. ఈ ప్రాజెక్టుల నీటి సామర్థ్యం, ప్రస్తుతం ఉన్న నీటి నిల్వ, ఆయకట్టు వివరాలు, లబ్ధి పొందుతున్న మండలాలు గురించి తెలుసుకున్నారు.. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పందికోన రిజర్వాయర్ ద్వారా మరింత ఆయకట్టుకు నీరందించేందుకు వీలుగా రిజర్వాయర్ కు సంబంధించి మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు రూ.210 కోట్లతో రూపొందించిన ఎస్టిమేట్స్ ను త్వరితగతిన ప్రభుత్వానికి పంపించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. హంద్రీనీవా విస్తరణ పనులకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న పనులను ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఈ ఏడాది జూన్ లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హంద్రీనీవా ద్వారా 68 ట్యాంకులను నింపడంలో భాగంగా జిల్లాలో ఉన్న 39 చెరువులకు గాను ఇప్పటివరకు 33 చెరువులకు నీరు నింపడం జరిగిందని, మిగిలిన ట్యాంకులను కూడా త్వరితగతిన నింపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. 33 చెరువులు ఫుల్ గా నింపారా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. 23 ట్యాంకులను ఫుల్ గా నింపామని, 10 ట్యాంకులను కు పాక్షికంగా నీరు నింపడం జరిగిందని అధికారులు తెలుపగా, పూర్తి వివరాలను తనకు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు..జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న సమస్యలు, అవసరమైన నిధులు, అలాగే గుండ్రేవుల, ఆర్డీఎస్, వేదవతి ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో అందచేయాలని కలెక్టర్ జలవనరుల శాఖ ఎస్‌ఈని ఆదేశించారు..కలెక్టర్ ల కాన్ఫరెన్స్ లో ఈ అంశంపై ప్రజెంటేషన్ ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు..తుంగభద్ర దిగువ కాలువ చివరి ఆయకట్టు రైతులకు డబ్బులిస్తేనే నీళ్ళు ఇస్తాం అని పత్రికల్లో వచ్చిన వార్తలపై కలెక్టర్ అధికారులను వివరణ అడిగారు..డబ్బు వసూళ్ల వంటి అక్రమాలు జరగకుండా ఇంజనీర్లు తగిన పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జలవనరుల శాఖ ఎస్ ఈ ద్వారకనాథ్ రెడ్డి, హంద్రీనీవా ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, ఈ ఈ లు, డిఈ లు శైలేష్, రామకృష్ణ , విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి,

**మార్చి 24,25 వ తేదీన బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సిఐటియు మద్దతు**




ఎమ్మిగనూరు,మార్చి, 13( శ్రీ చక్ర):-కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు డిమాండ్ చేశారు. మార్చి 24,25 వ తేదీలలో కేంద్ర ప్రభుత్వ బ్యాంకులలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని బ్యాంకు ఉద్యోగులు చేపట్టే సమ్మెకు మద్దతుగా సిఐటియు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు తాలూకా కార్యదర్శి బి.రాముడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి శాఖ ప్రస్తుతము బ్యాంకులలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా ఏళ్ల తరబడి బ్యాంకులలో పోస్టులు భర్తీ చేయకుండా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వం నియమించడం సరైనది కాదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు క్రమేనా ప్రైవేట్ పరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదని సిఐటియు నాయకులు విమర్శించారు. దేశవ్యాప్తంగా యునైటెడ్ ఫారం బ్యాంక్స్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేపట్టే మార్చ్ 24,25 వ తేదీలలో జరగబోయే సమ్మెకు సిఐటియు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ప్రత్యక్షంగా బ్యాంకు ఉద్యోగులకు అండగా ఉంటుందని సిఐటియు నాయకులు తెలిపారు. ప్రజలకు, ఖాతాదారులకు బ్యాంకు ఉద్యోగులు ఎన్నో రకాల సేవలు అందిస్తున్నారు ప్రస్తుతము ఖాళీ పోస్టులు ఉన్నందువల్ల పని భారం పెరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించకుండా ఉద్యోగులకు వ్యతిరేకంగా ఫిక్స్ టర్మ్ ఉద్యోగులను నియమించడం పట్ల బ్యాంకు జవాబుదారితనం తగ్గుతుందన్నారు. ఖాతాదారులకు సేవలు అందించడానికి సంపూర్ణ సహకారము ప్రస్తుత ఉద్యోగుల అందిస్తున్నారని తెలిపారు. కాబట్టి బ్యాంకు ఉద్యోగులు చేపట్టే మార్చి 24,25 వ తేదీలలో చేపట్టబోయే సమ్మెకు ఖాతాదారులు, ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారస్తులు సహకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు నాయకులు వీరేషు, నారాయణ సిఐటియు నాయకులు పి.రాజు, కే.కాజా పాల్గొన్నారు.

**గురుకుల కళాశాల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని, స్థితిగతులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి,**
**సబ్ కలెక్టర్, సంబంధిత వైద్యులతో మాట్లాడిన ఎమ్మెల్యే,**
**విద్యార్థులకు ఏ ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు చూసుకోవాలని విజ్ఞప్తి,**



ఎమ్మిగనూరు, మార్చి, 13 (శ్రీ చక్ర):-ఎమ్మిగనూరు గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అస్వస్థకు గురై ఆసుపత్రిలో చేరిన సంఘటన విషయం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి సంబంధిత వైద్యులతో, సబ్ కలెక్టర్ తో చరవాణి ద్వారా జరిగిన సంఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం విద్యార్థులు బాగున్నారని, ఎలాంటి ఇబ్బందులు లేవని, ఎండ వేడిమికి కారణమని ఎమ్మెల్యేకి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలం కారణంగా ఇంటర్మీడియట్ విద్యార్థులు జ్వరంతో ఇబ్బంది పడుతూ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులను శ్రద్ధగా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. విద్యార్థులు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఎప్పటికప్పుడు తాగునీరు, ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం గురుకుల కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. వైద్యులు కూడా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కావున విద్యార్థులు తల్లిదండ్రులు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదని వైద్యులు సూచించారు.

**జనసేన పార్టీ 11 వ ఆవిర్భవ సభకు పిఠాపురం బయలుదేరిన జనసైనికులు,**



ఎమ్మిగనూరు,మార్చి,13( శ్రీ చక్ర):-జనసేన పార్టీ స్థాపించి దశాబ్దకాలం పాటు నీతి, నిజాయితీతో నిర్విరామంగా అలుపెరగని పోరాటాలు చేస్తూ, నేడు కూటమిలో భాగంగా రాష్ట్రంలో అధికారం స్థాపించిన అనంతరం, 11 వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భముగా ఈరోజు మంత్రాలయం నియోజకవర్గంలోని, పెద్దకడబురు మండలం నుంచి మండల నాయకులు జిలకర గణేష్ ఆద్వర్యం లో జనసైనికులు, కార్యకర్తలు, బయలుదేరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జనసేన నాయకులు రామాంజనేయులు, ఏసోబు, గోవింద్, ఆకాష్ మహమ్మద్, మహాదేవ, అబ్దుల్, ఖాదర్, రాంప్రసాద్, చంద్ర, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కనగానపల్లి మండల నూతన కమిటీ ఎన్నిక





కనగానపల్లి మార్చి 13 గ్రామం నందు ఓబులేసుని గుడి సన్నిధి యందు గురువారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రైతులతో సమావేశం లో రైతు సంఘం మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నగిరి కాటమయ్య రైతు సమస్యలపై మాట్లాడుతూ రైతు గిట్టుబాటు ధరలు డాక్టర్ స్వామినేతను సిఫార్సుల అమలు రైతులకు. రుణమాఫీలు రైతుల పెట్టిన పంటలో చేతికి రాక అనేక రకాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారు రైతుకు మొత్తం ఒకేసారి రుణమాఫీ చేయాలని ఆంద్రి నివా కాలువను లైనింగ్ పనులు ఆపి. కాలువ వెడల్పు చేసి రైతులకు ఆయకట్టుకు మీరు విడుదల చేయాలని అన్నదాత సుఖీభవ ఇన్పుట్ సబ్సిడీ రైతాంగ సమస్యలపై అన్నగిరి కాటమయ్య మాట్లాడడం జరిగింది ఈ కమిటీని కాటమయ్య వేస్తూ రైతు సంఘం కనగానపల్లి మండల అధ్యక్షునిగా మామిళ్ళపల్లి గ్రామానికి. చెందిన. అంకె ఆదినారాయణను పార్టీ కండువా కప్పి పార్టీ సభ్యత్వం ఇస్తూ రైతు సంఘం తరపున రైతులకు అండగా ఉండాలని రైతాంగ సమస్యలపై పోరాడాలని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశించడం జరిగింది మామిళ్ళపల్లి అంకె ఆదినారాయణ మాట్లాడుతూ నన్ను నమ్మి కనగానపల్లి మండల రైతు సంఘం అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నగిరి కాటమయ్య కి సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య కి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మహదేవ్ కి రైతు సంఘం ఉపాధ్యక్షులు వడ్ల గోవిందు కి జిల్లా కౌన్సిల్ మెంబర్ రాంపురం రామాంజనేయులు కి రైతు సంఘం మండల కమిటీకి ఎల్లవేళలా అందుబాటులో ఉండి రైతాంగ. సమస్యలు చాలా ఉన్నాయి మండలంలోని రైతాంగ సమస్యలపై నిరంతరం రైతుల కోసం పాటుపడతానని మండలం లో అనేకమంది సాగులో ఉన్న వారికి పట్టాలు మంజూరు చేసే విధంగా రైతాంగ పోరాటాలకు సిద్ధమవుతామని నాకు ఇచ్చిన అవకాశాన్ని సిపిఐ పార్టీకి రైతు సంఘానికి కృతజ్ఞతలు తెలుపుతూ తున్నాను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కనగానపల్లి మండల కమిటీ సభ్యుల పేర్లు. కనగా నపల్లి మండల రైతు సంఘం గౌరవ అధ్యక్షులు 1. జింకల మాదన్న2 రైతు సంఘం మండల అధ్యక్షులు అంకె ఆదినారాయణ 3. రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి పసుల నాగరాజు 4. రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ అంకె నగేష్ 5. మండల రైతు సంఘం ఉపాధ్యక్షులు గవ్వల ప్రసాద్ బద్దలాపురం వి శ్రీరామ ులు 6. సహాయ కార్యదర్శులుగా ఎస్ రాజేంద్ర పామాల రాము ను ఏకగ్రీవంగా మండల కమిటీని ఎన్నుకోవడం జరిగినది

## శ్రీ కామేశ్వరీ మహానందీశ్వర స్వామి కి వైభవంగా 16రోజుల పండుగ

నంద్యాల , మార్చి 13- శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల 16 వ రోజుల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ 16 వ రోజు పండుగ సందర్భంగా శ్రీ కామేశ్వరి మహానందీశ్వర స్వామి వార్లకు మహిళలు చీర సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల తొలి రోజు చేసిన అంకురార్పణలో వచ్చిన మొలకలను క్షేత్రంలోని నంది తీర్థంలో(రుద్రగుండం) కలిపిన తరువాత చండీశ్వరుడు,అస్త్ర దేవతలతో రథం వద్దకు వెళ్ళి రథ దేవతలను ఉద్వాసన చేసి విశేష నైవేద్యాలు సమర్పించడం జరుగుతుందన్నారు .మహాశివరాత్రి .మహాశివరాత్రి రోజున జరిగిన శ్రీ కామేశ్వరీ మహానందీశ్వరుల కళ్యాణ, బ్రహ్మోత్సవ దీక్ష నేటితో పూర్తవుతుంది. ఈ సంవత్సరం మొలకలు బాగా రావడం జరిగిం దన్నారు. దీనివలన రాబోవు సంవత్సరం మంచి వర్షాలు పడి చక్కటి పంటలు పండి రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేద పండితులు దేవస్థానం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకునేలా అవగాహన కల్పించండి

ఈ నెల 15 వ తేదీన జిల్లా అంతటా స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలి

నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగాలి

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..గురువారం హౌసింగ్,స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర, ఉపాధి హామీ పనుల కల్పన పై స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎపిడిలు, ఎపిఓలతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ఆప్షన్ 1, 2 ఇళ్ల నిర్మాణాలకు అదనం ఆర్థిక సహాయంగా బిసీ, ఎస్సీలకు 50 వేలు, ఎస్టీలకు 75వేలు ఆర్థిక సహాయం అందచేస్తోందన్నారు.. దీంతో మొత్తం బిసి, ఎస్సీలకు 1.80 లక్షలకు బదులుగా 2.30 లక్షలు అందుతాయని, ఎస్టీలకు రూ.2.55 లక్షలు అందుతుందన్నారు... 10/12/2024వ తేది నాటికి పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలకు అదనపు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు..జిల్లాలో 9446 మంది లబ్దిదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు..ఈ నెల 15 నుండి 23 వ తేదీ వరకు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏ ఈ లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఈ విషయాన్ని వివరించాలని, అలాగే పాత్రికేయుల సమావేశాలు నిర్వహించి,లబ్దిదారులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ప్రతి నెల మూడో శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం నిర్వహించడంలో భాగంగా ఈనెల 15 వ తేదీన ప్రతి గ్రామం, వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నివారించండి,రీ యూజబుల్ ను ప్రమోట్ చేయండి అన్న థీమ్ తో జరుగుతున్న ఈ కార్యక్రమం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పార్కులు, బస్, రైల్వే స్టేషన్లు, వసతి గృహాలు, ఆసుపత్రులు తదితర అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని, ఆ మేరకు సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించుకుని క్లీనింగ్ కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను సంబంధిత వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు.జిల్లాలో కొన్ని శాఖల అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని, జడ్పీ సీఈవో నోడల్ ఆఫీసర్లతో సమావేశాలు నిర్వహించి ఈ అంశంపై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఇందుకు సంబంధించి లేబర్ మొబిలైజేషన్ 64 వేలకు మాత్రమే రీచ్ కావడం జరిగిందని, లక్ష కు టార్గెట్ పెట్టుకొని పనులు చేయాలన్నారు... తుగ్గలి, వెల్దుర్తి, ఆదోని మండలాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని, అదేవిధంగా కౌతాళం, ఎమ్మిగనూరు, హోలగుంద, ఓర్వకల్లు, చిప్పగిరి, కర్నూలు, కల్లూరు, కృష్ణగిరి, మంత్రాలయం, పెద్దకడుబూరు, కోడుమూరు, కోసిగి, ఆదోని మండలాల్లో కూడా ఇంకా పురోగతి సాధించాలని కలెక్టర్ సంబంధిత ఎంపీడీవో లను ఆదేశించారు.. కుటుంబానికి వంద పని దినాలు కల్పించడంలో భాగంగా పత్తికొండ, సి.బెళగల్, హోలగుంద మండలాల్లో తక్కువ పురోగతి సాధించారని, కేవలం హలహర్వి, కోడుమూరు మండలాలు మాత్రమే మంచి పురోగతి సాధించారని కలెక్టర్ తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఫామ్ పాండ్స్ కు సంబంధించి కేవలం 101 మాత్రమే గ్రౌండ్ చేయడం జరిగిందని, దేవనకొండ, పెద్ద కడుబూరు, కృష్ణగిరి, కౌతాళం మండలాల్లో పురోగతి సాధించలేదని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా హౌసింగ్ ద్వారా 90 పని దినాల కల్పనకు సంబంధించి కోసిగి, కౌతాళంలో ఇంకా 35 వేలు పని దినాలు కల్పించే అవకాశం ఉందని, ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఏపీడీలను, ఎంపీడీవోలను ఆదేశించారు.టెలి కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ అజయ్ కుమార్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ బకాయిలపై అధికారుల కొరడా


వాణిజ్య దుకాణాల ఎదుట నిరసనల హోరు

వినూత్నంగా బకాయిదారులకు పువ్వులతో విజ్ఞాపన




కర్నూలు, మార్చి13 (శ్రీచక్ర): నగరంలో వాణిజ్య దుకాణదారులు నగరపాలక సంస్థ నుండి ట్రేడ్ లైసెన్స్ తీసుకొని, ప్రభుత్వ ప్రయోజనాలను సగర్వంగా పొందాలని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు సూచించారు. గురువారం ఆయన సిబ్బందితో కలిసి పాత బస్టాండ్‌లో మొండి బకాయిదారులపై కొరడా ఝుళిపించారు. వినూత్నంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరణ చేసుకుని దుకాణదారులకు పువ్వులు ఇచ్చి, నగరపాలక చట్టాలకు సహకరించాలని విజ్ఞాపన చేశారు. దీర్ఘకాలంగా మొండిబకాయిలు ఉన్న దుకాణాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. సహకరించని దుకాణాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా పారిశుద్ధ్య పర్యవేక్షకులు నాగరాజు మాట్లాడుతూ పన్నులతోనే ప్రగతి సాధ్యమవుతుందని, వ్యాపారులు ప్రతి ఏడాది తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్‌ను బాధ్యతయుతంగా పునరుద్ధరణ చేసుకోవాలని సూచించారు. ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం నడపడం చట్టవిరుద్ధమని, దీనివల్ల జరిమానాలు, వ్యాపారాన్ని మూసివేయడం జరుగుతుందని తెలిపారు. వ్యాపారులు తక్షణమే తమ మొండి బకాయిలను చెల్లించాలని, ట్రేడ్ లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య తనిఖీదారులు లోకేష్, జిలాని, కార్యదర్శులు, పాల్గొన్నారు.

## రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): సంస్కృత రామాయణాన్ని తెలుగు భాషలోనికి అనువదించిన తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతిని పురస్కరించుకొని వారి చిత్ర పటానికి పూలమాల వేసి జిల్లా కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణాన్ని సంస్కృతం నుండి సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలోనికి రచించిన కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబను స్మరించుకోవడం సంతోషించదగిన విషయమన్నారు.. వ్యవహారిక భాషలో రామాయణం అందరికీ అర్థమయ్యే విధంగా, రామాయణాన్ని చక్కగా వివరించడంలో మొల్ల పాత్ర ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆ రోజుల్లో చదువు అందుబాటులో ఉండడమే చాలా తక్కువని, ఆడవారికైతే ఇంకా తక్కువగా ఉండేదని, అలాంటి కాలం లో సంస్కృతం అభ్యసించి తెలుగు వ్యాకరణాలు అన్ని తెలుసుకొని రామాయణం లాంటి మహా గ్రంధాన్ని తెలుగులోకి రచించగలిగి ప్రజలకు అందించడం అంటే చిన్న విషయం కాదన్నారు. ఇందుకోసం ఎన్నో పోరాటాలు, వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొని ఉండొచ్చన్నారు... తెలుగులో రామాయణం లాంటి గొప్ప కావ్యం అందించిన వారి దీక్ష, పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని కలెక్టర్ కొనియాడారు..ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సెట్కూరు సీఈవో డాక్టర్ కె వేణుగోపాల్,వివిధ కుల సంఘాల నాయకులు, పాల్గొని కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు ఘనంగా నివాళులర్పించారు.

## రాయలసీమ యూనివర్సిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారిపై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్

కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): రాయలసీమ యూనివర్శిటీ లో అవినీతి అక్రమాలకు పాల్పడిన మాజీ అధికారి పై సిఐడి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం వర్శిటీ ముఖద్వారం ఎదుట నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రాగిరి చంద్రప్ప, భీమ్ ఆర్మీ రాష్ట్ర కన్వీనర్ యస్.విజయ భాస్కర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ కన్వీనర్ మధుక్రిష్ణ లు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వర్శిటీ నందు ఉన్నత పదవులు పొంది ధనార్జనే ధ్యేయంగా పరిపాలన కొనసాగించి కొన్ని కీలక ఆర్థిక పరమైన అంశాలకు సంబందించి వౌచర్స్, ఫర్నిచర్ మిస్సింగ్,కీలక ఫైళ్ల దొంగతనాలు ఇతర అంశాలకు సంబందించి విజిలెన్స్, సి ఐ డి కేసులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి పెండింగ్ కేసులపై విచారణ చేపట్టి వర్సిటీ లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని అన్నారు.పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేసి యూనివర్సిటీ లో పాలనను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్, అంజి, లోకునాయక్, శివ, తదితరులు పాల్గొన్నారు




## మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

స్థాయి సంఘ సమావేశంలో మేయర్ బి.వై. రామయ్య

10 అజెండాలకు ఆమోదముద్ర

రూ.2.06 కోట్ల వినియోగానికి పచ్చజెండా



కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): నగరంలో మౌలిక వసతుల కల్పనే తమ ప్రధాన లక్ష్యమని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. 10 తీర్మానాలను, సాధారణ నిధుల నుండి రూ.2.06 కోట్ల నిధుల వినియోగానికి పచ్చజెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. ప్రజా విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తూ, ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయిస్తున్నామన్నారు. సభ్యులు లేవనెత్తిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమావేశంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబు, సభ్యులు యునూస్, క్రాంతి కుమార్, జుబేర్, విక్రమసింహా రెడ్డి, మేనేజర్ యన్.చిన్నరాముడు, ఆరోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి, యస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ ఇశ్రాయేలు, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఎగ్జామినర్ సుబ్రమణ్యం, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, సీ3 జి.ఎం. శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.×ఆమోదించిన తీర్మానాలు1. 91 మంది క్లాప్ ఆటోల డ్రైవర్లకు మూడు నెలల బకాయిలు రూ.32.76 లక్షలను చెల్లించేందుకు పచ్చజెండా ఊపారు.2. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి లేఖ, ప్రజల కోరిక మేరకు దామోదరం సంజీవయ్య (చెక్‌పోస్ట్) నుండి గుంటూరు వెళ్ళు రహదారి విస్తరణ వెడల్పును 120 అడుగుల నుండి 100 అడుగులకు మార్పు చేయుటకు, బాధితులకు టిడిఆర్ బాండ్ల జారీ, ఆర్ అండ్ బి శాఖ నుండి నష్టపరిహారం అందించుటకు అనుమతులు ఇచ్చారు.3. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు పెద్దపాడు, ఏ.నాగలాపురం గ్రామాలకు 128 సర్వే నెంబర్ నందు 1.08 సెంట్ల భూమిని స్మశానానికి కేటాయిస్తూ ఆమోదించారు. 4. కాల పరిమితి ముగిసిన కొండారెడ్డి బురుజు సమీపంలోని పూల మార్కెట్‌ను టెండర్ ద్వారా ఇప్పటివరకు వ్యాపారం నిర్వహించుకుంటున్న అసోసియన్ వారి విజ్ఞప్తి మేరకు మరో మూడేళు లీజుకు ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 5. బుధవారపేట నందు హిందూ స్మశాన వాటికలో మౌలిక సదుపాయాల కల్పన రూ.50 లక్షలు కేటాయించారు. 6. 41వ వార్డు సిద్దార్థ హోమ్స్ వద్ద రూ.15 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి టెండర్ పిలుచుటకు ఆమోదం తెలిపారు. 7. రాజ్‌విహార్ సమీపంలోని ఎల్లమ్మ గుడి నుండి బాపూజీ నగర్ వరకు హంద్రీ ఒడ్డున రహదారి నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. 8. పార్కుల నిర్వహణకు సంబంధించి కాలపరిమితి ముగిసిన కాంట్రాక్టర్ ద్వారా పనిచేస్తున్న 5 మంది సిబ్బందిని మరో నాలుగు నెలల పాటు, మరో 11 మందిని మూడు నెలల పాటు కాలపరిమితి పొడిగింపునకు అవసరమైన రూ.8.70 లక్షలు కేటాయింపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 9. చెక్‌పోస్ట్ నుండి ఎఫ్.సి.ఐ. కాలనీ, లేపాక్షి కాలనీల మీదుగా దిన్నెదేవరపాడు రహదారికి అనుసంధాన అయ్యే బిటి రహదారి విస్తరణ పనులను చేపట్టుటకు రూ.50 లక్షలు కేటాయించారు

## విజిబుల్ పోలీసింగ్ పెంచడం...రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యం

కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

గత నెల రోజుల నుండి డ్రంకన్ డ్రైవ్ , ఓపెన్ డ్రింకింగ్ పై జిల్లాలో కొనసాగుతోన్న పోలీసుల చర్యలు

బహిరంగ ప్రదేశాలలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై డ్రోన్ కెమెరాతో గట్టి నిఘా.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా క్షుణ్ణంగా వాహనాల తనిఖీలు




కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు నేర నివారణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తున్నారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజల్లో భద్రత భావం పెంపొందించడం , రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా కర్నూలు పోలీసులు చర్యలు చేపట్టారు. గత (ఫిబ్రవరి) నెలలో పోలీసులు తీసుకున్న చర్యలను జిల్లా ఎస్పీ గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. డ్రంకన్ డ్రైవ్ కేసులు 1,022 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 3 వేల జరిమానా విధించారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 1,976 నమోదు చేశారు. ఒక్కొక్కరి పై రూ. 1,000/- జరిమానా విధించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాల పై , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తున్న వారి పై నిరంతరం డ్రోన్ కెమెరాలతో గట్టి నిఘా కొనసాగుతోంది. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ 100 లేదా డయల్ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## రాజకీయ పార్టీల సలహాలను పరిగణలోకి తీసుకుంటాం

కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్.రవీంద్రబాబు

కర్నూలు, మార్చి, 13 (శ్రీచక్ర): రాజకీయ పార్టీలు తెలిపే సలహాలు, సూచనలు, అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతినెల మొదటి వారంలో రాజకీయ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇచ్చే సలహా సూచనలు, అభ్యంతరాలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కాగా జోహరపురం సమీపంలోని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేక, జోహరపురం 257, 258వ పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్ళాల్సి వస్తుందని, వారిని దృష్టిలో ఉంచుకుని ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపియం , ఇతర పార్టీల ప్రతినిధులు ఆర్వో దృష్టికి తీసుకొచ్చారు. కిడ్స్ వరల్డ్ సమీపంలోని సెమ్మరి స్కూల్ ఫర్ బాయ్స్ పోలింగ్ కేంద్రంలో వెంకటరమణ కాలనీ ఓటర్లు ఉన్నారని, అంతటి దూరం రావడానికి కొందరు ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని ప్రతినిధులు పేర్కొన్నారు. గడ్డబేకరి పోలింగ్ కేంద్రంలో సైతం ఇదే సమస్య ఉందని చెప్పారు. అలాగే ఓటర్ల జాబితాలో చిరునామా, నగరపాలక ఇంటి నెంబర్లు కొత్తవి గందరగోళంగా ఉందని ప్రతినిధులు ఆర్వో దృష్టికి తెచ్చారు.కార్యక్రమంలో తహశీల్దార్ ఇ.వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ డబ్ల్యా.ధనుంజయ్, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలందరికీ హోళీ పండుగ శుభాకాంక్షలు

మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలి

ఎదుటివారి మనోభావాలు దెబ్బతినేలా ఇబ్బంది కలిగించవద్దు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 13 (శ్రీచక్ర): కర్నూల్ జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హోళీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ మత సామరస్యం పాటిస్తూ సంతోషకర వాతావరణంలో హోళి పండగ జరుపుకోవాలని సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా పండుగ జరుపుకో వాలన్నారు. తల్లి దండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేశారు.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం 14 మార్చి 2025

## విలువలతో కూడిన కవిత్వాన్ని సమాజానికి అందించిన కవయిత్రి మొల్ల.- జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు.




భీమవరం మార్చి 13( శ్రీచక్ర )గురువారం కవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా స్థానిక కలెక్టరేట్లోని వశిష్ట సమావేశ మందిరంలో కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. రామాయణాన్ని వివిధ భాషల్లో ఎందరో రచించారని, వాల్మీకి మహర్షి రచించిన రామాయణాన్ని మొల్లమాంబ తనదైన శైలిలో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో తెలుగు భాషలో రచించడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి గణపతిరావు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో ధాన్యం కొనుగోలు పై శిక్షణ





కాజులూరు, మార్చి 13 (శ్రీచక్ర)కాజులూరు మండల పరిషత్ కార్యాలయం నందు దాళ్వా ధాన్యం కొనుగోలుపై ఆయా కేంద్రాల సిబ్బంది కి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా సివిల్ సప్లైస్ డిపార్ట్మెంట్ టెక్నికల్ టీం దుర్గా ప్రసాద్, సురేష్ లు విచేసి సిబ్బంది కి ధాన్యం కొనుగోలు యాప్ మీద , నాణ్యత ప్రమాణాలు గుర్తింపు పై మండల పరిధిలోగల 21 కేంద్రాల సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.అశోక్, డిప్యూటీ తహసీల్దార్ వేంకటేశ్వర రావు ,మండల విఆర్వోలు,వ్యవసాయ సహాయకులు, ధాన్యం కొనుగోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15 వ తేదీన తణుకులో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం

**హాజరుకానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఈ నెల థీమ్ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువుల ప్రోత్సాహకం.. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం: మార్చి 13,( శ్రీ చక్ర) ×ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారంను "స్వచ్ఛ ఆంధ్ర" దినోత్సవంగా ప్రకటించి ప్రతి నెల ఒక్కొక్క జిల్లాను ఎంపిక చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.×దీనిలో భాగంగా మార్చి 15న పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్యం, పరిశుభ్రతను పెంపొందించేందుకు "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" ప్రోగ్రాం కోసం కార్యాచరణ మార్గదర్శకాలు విడుదల చేసి ప్రతినెల నిర్వహించడం జరుగుతుందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర సూచికల ఆధారంగా పారిశుద్ధ్య చర్యలను సమర్థవంతంగా అమలు చేయడం, పర్యవేక్షించడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని బహుళ శాఖల సమన్వయంతో అమలు చేయాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీ రాజ్, అటవీ, పర్యావరణ, విద్యా, ఆరోగ్య, రవాణా, సంక్షేమ శాఖలు సహా కీలక ప్రభుత్వ విభాగాలు భాగస్వాములుగా చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కింద పట్టణాలు, గ్రామాలు, పారిశ్రామిక, వాణిజ్య ప్రాంతాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్ళు, అంగన్వాడీలు, మార్కెట్లు, రైలు, బస్ స్టేషన్లు, జాతీయ రహదారులు, టెక్స్టైల్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఇందులో భాగంగా జిల్లాల నోడల్ అధికారిగా సిపిఓ వ్యవహరిస్తారన్నారు. ఈ నెల స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో "సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించండి" అనే థీమ్తో నిర్వహించడం జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జయ కేతనం సభకు నేను సైతం సై అంటూ నాగేంద్ర చేయూత !

**2 వేల బైకులు పెట్రోల్ కూపన్లు పంపిణీ.మహిళలకు బస్సులు,ఆటోలు ఏర్పాటు**
**జనసేన యువనేత డాక్టర్ నాగేంద్ర**



కాజులూరు, మార్చి 13(శ్రీచక్ర) పిఠాపురం మండలం చిత్రాలలో నేడు జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు నేను సైతం సై అంటూ బంధనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ తనయుడు జనసేన యువనేత దేగల నాగేంద్ర తన వంతుగా మహిళల కోసం బస్సులు ఆటోలు ఏర్పాటు చేయగా బైకులమీద తరలివెళ్ళే యువతకు సుమారు 2వేలమందికి పెట్రోల్ కూపన్లను పంపిణీ చేశారు. ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు కొనసాగే నాగేంద్ర పవన్ కళ్యాణ్ అభిమానిగా ఇప్పటికే పలు సందర్భాల్లో ఆపన్నులకు ఆర్థిక సహాయం చేస్తూ ముందుకు వెళుతున్న నాగేంద్ర తనకంటూ ఒక ప్రత్యేకతతో ముందుకు కొనసాగుతున్నారు. దీంతో ఆవిర్భావ సభకు జిల్లావారిగా కమిటీ సభ్యులను ఎంపిక చేయగా రామచంద్రపురానికి నలుగురు సభ్యులు నియమించారు. అందులో కాజులూరు మండలానికి మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణను నియమించారు. దీంతో విషయం తెలుసుకున్న నాగేంద్ర ప్రస్తుతం దుబాయిలో ఉండటం చేత ఆ బాధ్యతను శివకృష్ణకు అప్పగించారు. శుక్రవారం నాగేంద్ర అందజేసే పెట్రోల్ కూపన్ల సహాయంతో మండల యువత అధ్యక్షులు కూనపరెడ్డి శివకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 2 మంది యువత బైక్ లతో ర్యాలీగా జనసేన ఆవిర్భావ సభకు తరలి వెళ్ళనున్నారు. రామచంద్రపురం జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ సారథ్యంలో భారీగా తరలి వెళ్తున్న జనసేన అభిమానులు, జనసైనికులు ,యువత, మహిళలు సమయస్ఫూర్తితో ఏ విధమైన ఒత్తిడి లేకుండా క్షేమంగా వెళ్లి క్షేమంగా రావాలని నాగేంద్ర ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే మహిళల కోసం ప్రత్యేకంగా బస్సులు ఆటోలు సైతం ఏర్పాటు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. దీంతో జనసేన ఆవిర్భావ సభకు నాగేంద్ర చేసిన ఏర్పాటుపై పలువురు జనసైనికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్లాస్టిక్ కవర్లు అమ్మకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు.మున్సిపల్ కమిషనర్ నాయుడు.



రామచంద్రపురం, మార్చి 13(శ్రీచక్ర)రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలో ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు జరగాలని అలా జరగకుండా అతిక్రమించినచో చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ నాయుడు ప్లాస్టిక్ కవర్లు వినియోగ దారులను హెచ్చరించారు. ఈమేరకు గురువారం ఆయన ఛాంబర్లో ప్లాస్టిక్ స్టాక్ హోల్డర్స్ తో అత్యవసర నామావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 120 మైక్రాన్ల మందం కంటే తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ మరియు ప్లాస్టిక్ వస్తువులు, కవర్లు వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని . అలాంటి ప్లాస్టిక్ కవర్లు వాడిన వారికి 5000/ రూపాయి వరకూ జరిమానా విధించడం జరుగుతుందని సమావేశంలో హెచ్చరించారు.

## హసన్ బాధలో సర్పంచ్ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ...!





రామచంద్రపురం మార్చి 13 ( శ్రీ చక్ర)స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ హసన్ బాద కార్యక్రమంలో భాగంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,పంచాయితీ రాజ్ కమీషనర్ ఆదేశానుసారం,కార్మిక శాఖా మంత్రి రామచంద్రపురం నియో?జకవర్గ ఎంఎల్ఏ వాసంశెట్టి సుభాష్ సూచన మేరకు తడి చెత్త,పొడిచెత్త వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందివ్వాలని రామచంద్రపురంమండలంహసన్ బాద గ్రామంలో, గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్రావుఆద్వర్యంలోసెక్రటరీ శ్రీనివాస్,సచివా లయం సిబ్బందితో కలిసి ఇంటింటికీ తిరిగి కర పత్రాలను అందజేసిసారు.అలాగే ఈవిషయంలో గ్రామస్థులకు అవగాహనకల్పించడంకల్పించారు.ఈసందర్భంగాసర్పంచ్ మాట్లాడు తూ ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ సూచన మేరకు స్వచ్ఛ హసన్ బాద కు సహకరించాలని పక్కన చెత్త వేయరాదని,పారిశుద్య కార్మికులు ఇంటింటికీతిరిగి చెత్త కలెక్ట్ చేస్తారని గ్రామస్థులకు తెలియజేసారు

## పశు వైద్యశాలలకు మందులు పంపిణీ



కోట మార్చి 13 (శ్రీచక్ర) : కోట మండలంలోని స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాలకు మందులు రావడం జరిగింది.ఈ మేరకు గురువారం కోట మండలంలోని కోట,చిల్లకూరు మండలాలకు చెందిన 12 పశు వైద్యశాలలకు ఆవులు,గేదెలు,గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకకుండా ఉండడానికి పలు రకాల మందులును ఆయా పశు వైద్యాశాలల సిబ్బందికి అందజేశారు.అదేవిధంగా కోట పశు వైద్యాధికారి డాక్టర్ బి వి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఎమర్జెన్సీ మందులు సహా పెయిన్ కిల్లర్స్ విటమిన్స్ ఆంటిబయోటిక్స్ వంటి మందులును సరఫరా చేయడం జరిగింది.ఈ పశు వైద్య శాలలకు చెందిన మందులు తిరుపతి నుండి వచ్చినట్లు వారు తెలియజేశారు.

## అందోళన కేసులో టీడీపీ నేతలకు విముక్తి

విజయవాడ,7ఏళ్ల నాటి ఆందోళనలపై టీడీపీ నేతలపై నమోదైన కేసును ప్రజాప్రతినిధుల కోర్టు కొట్టివేసింది. ఓబులాపురం మైనింగ్పై గతంలో టీడీపీ నేతల ఆందోళనలు, కేసులు నమోదు విషయం తెలిసిందే. గురువారం నాడు కేసులో వున్న నేతలు విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణకు హాజరైయారు. విచారణకు హాజరైన వారిలో మంత్రి అచ్చం నాయుడు, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి, దేవినేని ఉమా, నిమ్మకాయల చినరాజప్ప, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, ఎర్రబెల్లి దయాకర్, అమర్నాథ్ రెడ్డి, బాబు రాజేంద్రప్రసాద్, కోళ్ల లలిత కుమారి, పొలం నాగరాజు, చిన్నబాబు రమేష్, గురుమూర్తి తదితరులు ఉన్నారు. గత కొన్నేళ్లుగా విచారణకు హాజరవుతున్న నాయకులకు కేసు కొట్టివేతతో విముక్తి లభించింది. 2007లో ఓబులాపురం మైనింగ్ పరిశీలనకు వెళ్లిన 21 నేతల మంది పై కేసు నమోదైంది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీ మధ్య కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఓఎంసి అక్రమాలంటూ ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ పెద్ద ఎత్తున పోరాట చేసింది. వాటికి వ్యతిరేకంగా నాటి కాంగ్రెస్ పా ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అధినేత గాలి జనార్దన్ రెడ్డి కూడా టీడీపీని తీవ్ర స్థాయిలో విమర్శించే వారు.

## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులే మానవాళి ఆరోగ్యానికి రక్ష

**ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి**
**భూమి సారవంతంగా ఉండే చర్యలు చేపట్టాలి**
**జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య**






కర్నూలు , మార్చి 13 (శ్రీచక్ర): ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని , ప్రకృతి వ్యవసాయమే మన ఆరోగ్యానికి రక్ష అని జిల్లాస్థాయి ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ పంటలు2025-26 సమీక్ష సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య తెలియజేశారు.గురువారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయం మరియు అనుబంధ శాఖల తో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025-26 రైతు సాధికార సంస్థ- ప్రకృతి వ్యవసాయం పై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి.నవ్య పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... ఇపుడు వ్యవసాయం ఖరీదైన క్రిమిసంహార మందులు మరియు ఎరువులతో జరుగుతున్నది అని దీనివల్ల ఆ విష ప్రభావం ఉత్పత్తి అయ్యే పండ్లు, కూరగాయలు మరియు ఆహార దినుసులలో కి ప్రవేశిస్తున్నది. ఆ విధమైన ఆహారాన్ని మనము తీసుకోవడము వలన మన ఆరోగ్యం వివిధ అనారోగ్యాల వలన చెడిపోతున్నది. అలాగే నేల కూడా విషతుల్యమై పంటలు సరిగా పండని నిస్సారమైన భూములుగా మారిపోతున్నాయి. దీన్ని నివారించడానికి మనము ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని తెలియజేశారు. కావున అన్ని వ్యవసాయ శాఖలకు చెందిన సిబ్బంది గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి వారికి కావలసిన విషయపరిజ్ఞానాన్ని అందజేసి వారు తక్కువ ఖర్చుతో జీవామృతాలు మరియు మంచి విత్తనాలతో పంటలు పండించే విధానాన్ని రైతులకు అందజేయవలసిందిగా కోరారు. జిల్లా లో ఎంత మంది రైతులు ఉన్నారు , ఎంతమంది ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు అన్న వివరాలు సేకరించుకొని ప్రకృతి వ్యవసాయం చేయడానికి అందరిని ప్రేరేపించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రకృతి వ్యవసాయం చేసే చర్యలు ముఖ్యంగా వివరించి ప్రోత్సహించవలసిందిగా కోరారు. అంతకుముందు జిల్లా వ్యవసాయ అధికారిని వరలక్ష్మి మాట్లాడుతూ... 2016లో రైతు సాధికారత సంస్థను ప్రారంభించారు. అప్పటినుండి రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేయటం, నీటిని పొదుపుగా వాడటం, విత్తనం నాటిన నుండి తిరిగి విత్తనం ఉత్పత్తి వచ్చేంతవరకు తీసుకోవలసిన చర్యలు, సూచనలు ప్రకృతి వ్యవసాయంలో ప్రదర్శిస్తూ విషరహితమైన వ్యవసాయ ఉత్పత్తులు అందించడమే లక్ష్యంగా సిబ్బంది కృషి చేస్తున్నారని, అది కొనసాగిస్తూ ఇప్పుడు ఆ సంఖ్యను గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాల్సిందిగా సిబ్బందిని కోరారు.ఈ సమావేశాన్ని పురస్కరించుకొని డి ఆర్ డి ఎ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఇప్పుడు ప్రచారం చేస్తూ గ్రామీణ ప్రాంతాలలో గణనీయంగా ప్రకృతి వ్యవసాయదారుల సంఖ్యను పెంచుకోవడం చాలా అవసరం అని తెలియజేశారు. గతంలో అధిక ఉత్పత్తుల కొరకు కెమికల్స్ వాడి నేలను నిస్సారవంతం చేశామని ఇప్పుడు సరిదిద్దుకోవలసిన అవసరం ఏర్పడిందని అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారని తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమం గ్రామం స్థాయిలో చేసి అతి తక్కువ పెట్టుబడులతో ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా సిబ్బంది కృషి చేయాలని కోరారు. కర్నూలు జిల్లాలో 1,15,000 మంది మహిళా సంఘం సభ్యుల వారిని పెరటి తోటలు (కిచెన్ గార్డెన్స్ )వైపు ఆకర్షించే లక్ష్యాన్ని చేరుకోవాలని అందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తడకనపల్లె కు చెందిన జుబేదా బేగం ప్రకృతి వ్యవసాయం(పాల ఉత్పత్తులు )మరియు ఉల్లిపాయల ప్రాసెసింగ్ ద్వారా నెలకు దాదాపు 50 వేల రూపాయలు , గూడూరు కు చెందిన బత్తిన లక్ష్మి దాదాపు 40 వేల రూపాయలు సంపాదిస్తున్నట్టు తెలిపారు .బత్తిన లక్ష్మి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచ మహిళా దినోత్సవం రోజున ప్రకృతి వ్యవసాయం చేస్తున్నందుకు మార్కాపురం సభలో సన్మానించారు. చాకలి పుల్లయ్య నేషనల్ వైడ్ అవార్డు సాధించారు. మల్లికార్జున న్యాచురల్ ఫార్మింగ్ మార్కెటింగ్ వలన బెంగుళూరు మిల్లెట్ ఒ ఆర్గానిక్ ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ సమావేశానికి హాజరయ్యారు. వీరిని జిల్లా జాయింట్ కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశానికి ఏపీఎంఐపి పిడి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు, డిడి ఫిషరీస్ శ్యామల, ఏడి మార్కెటింగ్ నారాయణమూర్తి, అగ్రికల్చర్ ఆఫీసర్ లక్ష్మయ్య, డిఎల్ఎంపి, అగ్రికల్చర్ ఆఫీసర్లు, డిఆర్డిఏ ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

# విజయసాయి అప్రూవర్ గా మారుతున్నారా...



విజయవాడ, మార్చి 13, (న్యూస్ పల్స్) వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మనసులో తాను లేనన్న విషయం తెలియగానే మనసు విరిగిపోయిందని వైసీపీలో తను ఒక్కొక్క మెట్టు దిగుతున్న కొద్ది కొంతమంది ఒక్కొక్క మెట్టు ఎదుగుతూ జగన్ చుట్టూ ఒక కోటరీ లా తయారయ్యారని " వైసిపి మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి అన్నారు. పార్టీ నుంచి బయటికి వెళ్లిపోతున్న టైంలో అధినాయకత్వంపై ఎలాంటి విమర్శలు చేయని సాయి రెడ్డి విజయవాడలో సిఐడి ముందు విచారణకు హాజరైన సమయంలో మీడియా ముందు తన వేదనంతా బయట పెట్టేశారు. కాకినాడ పోర్టులో వాటాలను విజయసాయిరెడ్డి, అల్లుడి సోదరుడు శరత్ చంద్రరెడ్డి,వైవీ సుబ్బారెడ్డి తనయుడు విక్రాంత్‌రెడ్డి బలవంతంగా లాగేసుకున్నారని పోర్టు యజమాని ఐఎ రావు సిఐడికి ఫిర్యాదు చేశారు. దీంతో కేసు పెట్టి సీఐడీ నోటీసులు అందజేసింది. మొదట్లో చంద్రబాబు నాయుడిపై విజయ సాయిరెడ్డి నిప్పులు చెరిగారు. అది గతం ఇప్పుడు ఆయన వైసీపీ మాజీ నేత. అందుకే కానీ బుధవారం విచారణకు హాజరైన తర్వాత ఆయన శైలి మారిపోయింది. ప్రధానంగా వైసిపి హైకమాండ్‌ని టార్గెట్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు.కాకినాడ పోర్టు వివాదంలో తన పాత్ర లేదని చేసిందంతా వైవి సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్ రెడ్డి అని చెప్పారు. వాళ్లు అమెరికా వెళ్ళినప్పుడు కేసు వేసిన కె.వి రావు ఇంట్లోనే ఉండేవారిని ఆరోపించారు విజయసాయిరెడ్డి. అలాగే ఈ కేసుకు సంబంధం లేని మద్యం స్కాంపై కూడా మాట్లాడుతూ అప్పటి జగన్ ప్రభుత్వం అడ్వైజర్ కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కనుసన్నల్లోనే వ్యవహారం నడిచిందని బాంబు పేల్చారు. ఆ కేసులో కూడా విజయసాయిరెడ్డి సహా వైసీపీకి చెందిన చాలా ముఖ్యమైన వాళ్ళ పేర్లు ఉన్నాయి. దీనిపై సిట్ వేశారు ప్రస్తుతం విచారణ సాగుతోంది. త్వరలోనే కొన్ని పెద్ద తలకాయల అరెస్టులు తప్పవని అంటున్నారు.వైసీపీ నుంచి ఎవరైనా తనపై విమర్శలు చేస్తే చాలా విషయాలు మాట్లాడతా అంటూ విజయసాయిరెడ్డి వార్నింగ్ పంపించారు. దీనితో విజయసాయిరెడ్డి త్వరలో అప్రూవర్‌గా మారతారా అంటూ ఏపీ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలైంది. విచిత్రంగా సాయి రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేసినా పార్టీ నుంచి పెద్ద లీడర్లు ఎవరూ ఇంతవరకూ స్పందించలేదు. దాంతో విజయసాయి రెడ్డి దగ్గర పార్టీకి చెందిన చాలా రహస్యాలు ఉన్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో మొదలైంది. పార్టీ వదిలి తాను వెళ్తాను అన్నప్పుడు "తనకు విశ్వసనీయత లేదని, భయపడ్డానని, ప్రలోభాలకు లొంగి పోయానని " జగన్ అన్నారు. కానీ తనకు అలాంటివేవీ లేవని.. సిబిఐ,ఈడీ కేసులు ఉన్నా భయపడలేదని చెప్పుకొచ్చారు విజయసాయి రెడ్డి. జగన్ చుట్టూ ఏర్పడిన కోటరీ ఆయనకు వాస్తవాలు తెలియకుండా చేస్తుందని ఆరోపించారు. నాయకుడు చెప్పుడు మాటలు వినడం మొదలుపెడితే పార్టీకి ప్రజలకు తీవ్ర నష్టమని హెచ్చరించారు. గత మూడున్నర ఏళ్లుగా అవమానాలు ఎదుర్కొంటూ వచ్చానని సాయిరెడ్డి అన్నారు. సజ్జల రామకృష్ణ రెడ్డి, వైవీ సుబ్బారెడ్డి ఒకోను ఉద్దేశించి విజయ సాయిరెడ్డి ఈ కామెంట్స్ చేశారని సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది. విజయ సాయి రెడ్డిని ఉత్తరాంధ్ర ఇంచార్జ్ బాధ్యతల నుంచి తప్పించి వైవి సుబ్బారెడ్డిని పంపించారు. ఢిల్లీలోనూ వైవి సుబ్బారెడ్డికి ప్రాధాన్యత పెంచారు. సీఎం క్యాంపు కార్యాలయంలో మొత్తం సజ్జలదే హవా కావడం తనను దూరం పెట్టారనేది విజయసాయి రెడ్డి అభిప్రాయం. అధినాయకుడు జగన్ దగ్గరే తనకు విలువ లేదని తెలిసి మనసు విరిగిపోయిందని ఆయన మొదటిసారిగా మీడియా ముందు బాధ వెళ్లబుచ్చారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే త్వరలోనే విజయ సాయి రెడ్డి తనపై నమోదైన కేసుల్లో అప్రూవర్‌గా మారే అవకాశం లేకపోలేదని అంటున్నారు. అదే గనుక జరిగితే వైసీపీలో పెద్ద తలకాయలకు చాలా ఇబ్బందులు తప్పవని అప్పుడే రాజకీయ వర్గాల్లో చర్చలు ఊపందుకున్నాయి.

# ఓడిపోయాక గుర్తొచ్చాయ... నాయనా

## సోషల్ మీడియాలో జగన్ పై సెటైర్లు

గుంటూరు, మార్చి 13, (న్యూస్ పల్స్) వైఎస్సార్సీపీ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఆ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ ప్రారంభోత్సవం నాడు అధ్యక్షుడు చేసే పనే కదా అనుకోవచ్చు. అలా అయితే ఇప్పుడు మాట్లాడుకోవలసిన పనేముంది. 2011, మార్చి 12న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అనగా వైఎస్సార్సీపీని ప్రారంభించారు. అంటే ఇప్పటికి 14 వార్షికోత్సవాలు జరిగాయి. అయితే వీటిలో ఇప్పటి వరకూ ఆ పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడు అయిన జగన్ మోహనరెడ్డి ఎన్నిసార్లు జెండా ఎగరేశారో తెలుసా? రెండు లేదా మూడుసార్లు మాత్రమే?ఓ రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినోత్సవం అన్నది చాలా ముఖ్యమైంది. అలాగే పార్టీ మీటింగ్‌లు, అప్పుడప్పుడు పార్టీ ప్లీనరీలు వంటివి చేస్తుంటారు. తెలుగుదేశం పార్టీ తమ వార్షిక వేడుకలు మహానాడు పేరుతో జరుపుకుంటుంది. జనసేన తొలిసారిగా ప్లీనరీని జరుపుకోబోతోంది. వైఎస్సార్సీపీ ఇంతకు ముందు రెండుసార్లు ప్లీనరీని నిర్వహించింది. ఇవాళ విజయవాడలోని పార్టీ కార్యాలయంలో జగన్ మోహనరెడ్డి తమ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఎగురేశారు.పార్టీ జెండాలను ఆయా పార్టీల అధ్యక్షులు తరచుగా ఏమీ ఆవిష్కరించరు కానీ ఆవిర్భావం రోజు మాత్రం తప్పనిసరిగా ఆ పనిచేస్తారు. కానీ 2011లో పార్టీని ప్రారంభించి హైదరాబాద్ జూబ్లిహిల్స్ లో కార్యాలయం ఏర్పాటు చేసినప్పుడు తొలిసారిగా ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆ తర్వాత ఉపఎన్నికల్లో విజయం తర్వాత పార్టీ అడ్రెస్ విజయవాడకు మారింది. అక్కడ పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసినా జగన్ మోహనరెడ్డి మాత్రం పార్టీ కార్యాలయానికి ఎక్కువగా వెళ్లలేదు. ఈ పద్నాలుగేళ్లలో ఆయన జెండాను ఆవిష్కరించింది. పార్టీ కండువాను ధరించింది చాలా అరుదైన సందర్భాల్లో మాత్రమే.తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి 2014లో హైదరాబాద్ లో శాసనసభ లో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంలో జగన్ మోహనరెడ్డి పార్టీ కండువాను ధరించారు. ఆ తర్వాత ఎప్పుడూ లేదు. 2019 ఎన్నికలకు ముందు గుంటూరులో నిర్వహించిన ప్లీనరీలో కూడా పార్టీ కండువా వేసుకోలేదు. 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించి అసెంబ్లీకి వచ్చేప్పుడు కూడా వేసుకోలేదు. ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు.. అంతకు ముందు చాలా తక్కువగా మాత్రమే పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన.. సీఎం అయిన తర్వాత ఇక పార్టీ కార్యాలయం వైపే చూడలేదు. చాలా సార్లు విజయవాడ కార్యాలయంలోనూ.. ఆ తర్వాత తాడేపల్లి బైపాస్ కార్యాలయాల్లోనూ సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర సీనియర్ నేతలే జెండాను ఆవిష్కరించారు.జగన్ మోహనరెడ్డికి జనంలో ఉన్న చరిష్మా వల్ల ఆయన తిరుగులేని మెజార్టీ సాధించారు కానీ.. ఆయన పార్టీని మాత్రం? జనరల్‌గా పార్టీని నడిపించే ప్రిన్సిపల్స్ ప్రకారం నడపలేదు. వైఎస్సార్సీపీకి కూడా హై లెవల్ నాయకుల కమిటీ ఉంది కానీ వాళ్ల సమావేశం అయ్యేది తక్కువ. వాళ్లతో జగన్ మీటింగ్ పెట్టేది మరీ తక్కువ . ఇక పార్టీ కార్యవర్గం, విస్తృత స్థాయి సమావేశాలు, పార్టీ అనుబంధ విభాగాలు మీటింగ్స్ గురించి మాట్లాడుకోవడానికి ఏం లేదు. వైఎస్సార్సీపీలో రాజకీయ వ్యవహారాలు అప్పట్లో ఉన్న త్రిమూర్తులు సజ్జల, వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి చూసుకునేవారు. విజయసాయిరెడ్డి పూర్తిగా ఉత్తరాంధ్రను.. వైవీ గోదావరి , రాయలసీమలను చూస్తే.. రాష్ట్ర వ్యాప్తంగా నాయకుల వ్యవహారాలను సజ్జల చూసేవారు. అలాగే పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వానికి- పార్టీకి మధ్య వారధిగా కూడా సజ్జలనే ఉన్నారు. ఇక జగన్ కుటుంబ ఆంతరంగిక బృందంలో చెవిరెడ్డి ఉంటూ.. పార్టీకి సంబంధించిన సర్వేలు, ఫీడ్‌బ్యాక్ మెకానిజం చూసేవాళ్లు. మొత్తం మీద పార్టీ సెటప్ ఇదే. అధికారంలోకి వచ్చిన తర్వాత అయితే ఆయన పూర్తిగా పార్టీకి అందుబాటులో లేరు.ముఖ్యమంత్రిగా రాష్ట్రం మొత్తానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి పార్టీ కార్యకలాపాల్లో ఉండకూడదని నిర్ణయించుకున్నారని వైసీపీ నేతలు కవర్ చేయడానికి ప్రయత్నిస్తారు కానీ అదంత సమంజసంగా అనిపించదు. వైఎస్ జగన్ పార్టీని వద్దనుకోలేదు. పైగా ఆయన ఇంత వరకూ చరిత్రలో లేని విధంగా ఆ పార్టీకి జీవితకాల అధ్యక్షుడిగానూ ప్రకటించుకున్నారు. అయితే ఎలక్షన్ కమిషన్ ఒప్పుకోలేదు అది వేరే సంగతి. జాతీయ పార్టీల్లో పార్టీ అధ్యక్షులుగా లేని సీఎంలు.. పార్టీ కార్యక్రమాలకు హాజరవుతారు. అంతెందుకు ప్రధాని నరేంద్ర మోదీ సైతం బీజేపీ జాతీయ ప్లీనరీలో పాల్గొంటారు. ఇతర మీటింగ్‌లకు వెళతారు. తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పుడు అలాగే చేస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం అధ్యక్షుడు, సీఎం కూడా ఆయన ఈ దఫా కూడా చాలాసార్లు పార్టీ ఆఫీసుకు వెళ్లారు. అంతకు ముందూ చేశారు. అంతెందుకు జగన్ తండ్రి, వైఎస్ రాజశేఖరరెడ్డి సైతం సీఎంగా పార్టీ కార్యక్రమాలకు అటెండ్ అయ్యారు.ఈ విషయంపై పార్టీలో చర్చ జరిగినా ఆ విషయాన్ని ధైర్యంగా జగన్ కు చెప్పగలిగే వాళ్లు అప్పట్లో లేరు. కేవలం జగన్ ఇమేజ్ మీదనే తాము గెలిచాం కానీ.. గ్రామ, మండల , జిల్లా స్థాయిలో పార్టీ కార్యకలాపాలు లేవని ఆ పార్టీ నేతలు అంటుండేవారు. పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు పార్టీ ఆర్గనైజేషన్ ను బలపరచడానికి కొంత ప్రయత్నం చేసినప్పటికీ.. అదేమీ సక్సెస్ కాలేదు.2024లో ఘోరమైన ఓటమి తర్వాత పార్టీ అధినేత జగన్ మోనహరెడ్డిలో కొంత మార్పు వచ్చింది అనుకోవచ్చు. ఓడిపోయిన వెంటనే ఆయన పార్టీ నేతల మీటింగ్ పెట్టారు. ఇక నుంచి నేను మీ తోనే అని చెప్పారు. ఎక్కువగా పార్టీ నేతలను కలిశారు. ఐదేళ్లు పోరాటం చేద్దాం అని చెప్పారు. అంతే కాదు.. మొన్న అసెంబ్లీకి వైసీపీ కండువాను మెడలో వేసుకొని వచ్చారు. బహుశా ఈ 14 ఏళ్లలో ఆయన్ను పార్టీ కార్యకర్తలు ఓ 2-3 సార్లు మాత్రమే అలా కండువాతో చూసి ఉంటారు అంతే. ఇప్పుడు తరచుగా పార్టీ కార్యాలయానికి కూడా వస్తున్నారు. అయితే ఇప్పుడు ఆ కార్యాలయం ఆయన ఇంటి ప్రాంగణంలోనే ఉంది. ఒకప్పుడు సీఎం క్యాంప్ ఆఫీసుగా పనిచేసిన కార్యాలయాన్నే ఇప్పుడు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యాలయంగా మార్చారు. ఆయన ఇప్పుడు తరచుగా అక్కడకు వస్తున్నారు నేతలతో మాట్లాడుతున్నారు. చాలా మారిపోయారు. ఆ మార్పులో భాగమే.. ఇప్పుడు పార్టీ జెండా ఎగరేయడం. ఓడిపోయాక కానీ పార్టీని పట్టించుకోవాలని తెలిసిరాలేదు అని కొంతమంది సణుగుతుంటే.. ఏదైతే ఏంటి మాకు కావలసింది ఇదే అని ఆ పార్టీ కార్యకర్తలు ఖుషీ అవుతున్నారు.

# టీడీపీకి ట్రబుల్ షూటర్ కావలెను...

విజయవాడ, మార్చి 13, ఏపీ రాజకీయాలు గమనిస్తున్న వాళ్లకి స్పష్టంగా ఒక విషయం అయితే అర్థమవుతోంది. టీడీపీలో నెమ్మదిగా సీనియర్లను పక్కన పెడుతూ యువరక్తాన్ని పార్టీలోకి ఎక్కించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వంలోని కీలక పదవులు వాళ్లకే దక్కుతున్నాయి. 2024 ఎన్నికల్లో గెలిచాక అధిక శాతం మంత్రి పదవులు యువకులకు కొత్తగా ఎమ్మెల్యేలగా ఎన్నికైన వాళ్లకు దక్కాయి. ప్రస్తుత జనరేషన్‌కి ఇది కరెక్టే. కానీ దీనిలో ఒక చిన్న ఇబ్బంది కూడా కనిపిస్తోంది. చాలామంది సీనియర్లు సైలెంట్ అయిపోవడంతో కీలకమైన అంశాల్లో ఇంకా చెప్పాలంటే ఇబ్బందికరమైన పరిస్థితి ఎదురైనప్పుడు నిర్ణయాలు తీసుకోవడంలో తడబాటు కనిపిస్తోంది. సంక్షోభాన్ని పరిష్కరించి పరిస్థితులను పార్టీకి అనుకూలంగా మార్చే ట్రబుల్ షూటర్స్ కరవైపోయారు. ఏదైనా ఇబ్బంది కరమైన పరిస్థితి ఎదురైనప్పుడు పరిష్కరించాలంటే దానికి కచ్చితంగా సీనియారిటీ కావాలి. ప్రత్యర్థి పార్టీలు ఏదైనా అంటే కౌంటర్ ప్రెస్‌మీట్ పెట్టి ఇటువైపు నుంచి మరో తిట్టే వాళ్లే ఉంటున్నారు. కానీ ఆ విమర్శలను పార్టీకి అనుకూలంగా మార్చే నైపుణ్యం సీనియారిటీతోనే వస్తుంది. ప్రస్తుత టిడిపిలో అది లోపించిందన్న అభిప్రాయం ఉంది. ఒకప్పుడు చంద్రబాబుకి అండగా ఎర్రన్నాయుడు, కడియం శ్రీహరి, అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడు, లాల్ జన్ బాషా లాంటి నేతలు ఉండేవారు. తర్వాత కాలంలో దేవినేని ఉమా, తలసాని శ్రీనివాస్ యాదవ్, మోత్కుపల్లి నరసింహులు ఇలా లిస్టు పెద్దగానే ఉండేది. ఇప్పుడు పార్టీలో ఉన్నవాళ్లు ఎక్కువ మంది వ్యాపారస్థులు, యువకులు కావడంతో ఆ ట్రబుల్ షూటర్ స్థానం లోపించిందన్న మాటలు పార్టీ నుంచే వినిపిస్తున్నాయి. టిడిపి ఇటీవల కాలంలో రెండు ఘటనల్లో సీనియరిటీ లేమిని ఎదుర్కొంది. మొదటిది గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించిన ఇష్యూ. రెండోది గుంటూరు మిర్చి యర్డు అంశం. గ్రూప్ 2 ఎగ్జామ్స్‌కు సంబంధించి ఉన్న ఇబ్బందులను, రిజర్వేషన్ వివాదాన్ని నారా లోకేష్ దృష్టికి సరైన సమయంలో అధికారులు తీసుకెళ్లలేదని అంటారు. ఆ తర్వాత జరిగిన తతంగం అందరికీ తెలిసిందే. తాము ఇచ్చిన జీవో 77కు విరుద్ధంగా తామే ఇచ్చిన నోటిఫికేషన్ కావడంతో విపక్ష వైసిపి దీనిలో పెద్దగా కలుగజేసుకోలేదు. కానీ టిడిపికి చాలా ఇబ్బంది కలిగించే పరిణామాలే గ్రూప్ 2 పరీక్ష నిర్వహణలో ఉన్నాయి. దాదాపు 90 వేలమంది అభ్యర్థులకు సంబంధించిన అంశం కావడంతో వారిలో ఎంత మందిలో ఇంకా దీనిపై వ్యతిరేకత ఉందో బయటకు తెలియని పరిస్థితి. ఈ ఇష్యూని డీల్ చేయడంలో కూటమి ఫెయిల్యూర్ అనే చెప్పాలి. రెండోది గుంటూరు మిర్చి యార్డ్‌లో జగన్ నిరసనకు వెళ్లిన అంశం. మిర్చి రేటు పెంపు అంశంలో తన నిరసన తర్వాతే కేంద్రంతో మాట్లాడిన టిడిపి ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిందని ఆ క్రెడిట్ తమదేనని వైసిపి ఓన్ చేసుకుంది. దీనిపై ఒకటి రెండు ప్రెస్ మీట్‌లు పెట్టి జగన్‌ని విమర్శించడం

మినహా పెద్దగా చేసింది ఏమి లేదు. ఇలాంటి అంశాల్లోనే సీనియారిటీ అనేది పనికొస్తుంది. జరిగిన ఇష్యూలోని అన్ని వివరాలను పార్టీకి అనుకూలంగా మార్చుకుంటూ ప్రజల్లో అవగాహన పెంచడం సీనియర్ల వల్ల మాత్రమే అయ్యే పని. 'కాంగ్రెస్‌లో సీనియర్ మోస్ట్ లీడర్, తమిళనాడుకు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కామరాజ్ రూపొందించిందే కామరాజ్ ప్లాన్. దీని ప్రకారం సీనియర్లు ప్రభుత్వ పదవులు నుంచి దిగిపోయి పార్టీకి పరిమితం కావాలి యంగ్ జనరేషన్ మంత్రి పదవిలో ఉండాలి. స్వయంగా తానే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయి 1963లో ఈ ప్లాన్ ప్రకటించారు. నిజానికి ఇది లాల్ బహదూర్ శాస్త్రి, తర్వాత ఇందిరాగాంధీని ప్రధానులు చేయడానికి మొరార్జీ దేశాయ్‌ని దెబ్బ కొట్టడానికి తీసుకొచ్చిన ప్లాన్ అనే విమర్శలు కూడా ఉన్నాయి. కానీ ఇందిరా గాంధీకి తర్వాత కాలంలో ఇది ఎంతో ఉపయోగపడింది. ఈ ప్లాన్ పేరుతో సీనియర్లను పార్టీ పదవుల్లో ఉండిపోయేలా చేసి తనకు కావలసిన యంగ్ టీమ్‌ని ప్రభుత్వ పదవుల్లో నియమించుకున్నారామె. అప్పట్లో సరైన విపక్షం ఉండేది కాదు కాబట్టి కాంగ్రెస్‌కి ఆ ప్లాన్ వర్కౌట్ అయింది. కానీ ఇప్పుడు టిడిపి జగన్ రూపంలో బలమైన ప్రత్యర్థిని ఎదుర్కొంటుంది. మరి ఇలాంటి సమయంలో సీనియర్లు అందర్నీ పక్కన పెట్టేయడం టిడిపి వేస్తున్న సరైన స్టెప్పో కాదో భవిష్యత్ రాజకీయాలే నిర్ణయిస్తాయి.

# పవన్ కళ్యాణ్ శాఖలో లోకేష్ చొరవ



విజయవాడ, మార్చి 13, (నారా లోకేష్ క్షమాపణ చెప్పారు. నల్లమల లోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం కాశీనాయన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేశారు. నిరంతర అన్నదానం జరిగే కట్టడాలు కూడా ఇందులో ఉన్నాయి. టైగర్ జోన్ ఏర్పాటు, అటవీ శాఖ నిబంధనల వల్ల ఫారెస్ట్ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని కాశీనాయన ఆశ్రమాన్ని కూల్చేశారు. దీనిపైనే నారా లోకేష్ క్షమాపణ చెబుతూ ప్రజల మనోభావాల్ని విజ్ఞప్తులను అధికారులు దృష్టిలో పెట్టుకుని ఉంటే బాగుండేదని.. ఈ ఘటనకు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. అలాగే కూల్చేసిన కట్టడాలని తిరిగి తాను నిర్మిస్తానని భక్తులకు హామీకు ఇచ్చారు.నారా లోకేష్ ప్రకటన భక్తులకు ఊరట కలిగించిన మాట వాస్తవమే కానీ ఆ శాఖ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి చెందింది కావడం విశేషం. అటవీ శాఖ బాధ్యతలు ప్రస్తుతం ఆయన నిర్వహిస్తున్నారు. కాశీనాయన కట్టడాలని కూల్చేయొద్దు అంటూ పవన్ కళ్యాణ్ కి ఇప్పటికే చాలా వినతులు అందాయి. కానీ ఆయన నుండి స్పందన రాలేదు. ఇప్పుడు విద్యా, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ఎంటర్ కావడం తో భక్తులకు ఊరట కలిగింది. కానీ ఇలా జనసేనకు చెందిన మంత్రిత్వ శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడం ఏపీ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. గతంలో హోంశాఖ బాధ్యతలు టిడిపి సరిగా నిర్వహించడం లేదంటూ హోం మంత్రి అనితను పవన్ కళ్యాణ్ బహిరంగంగానే విమర్శించిన ఘటన ఇంకా ఎవరూ మరువలేదు.తాను గనుక హోంశాఖ తీసుకుంటే పరిస్థితి వేరేలా ఉంటుందని కూడా పవన్ కళ్యాణ్ అప్పట్లో ప్రత్యర్థులకు వార్నింగ్ ఇచ్చారు. కానీ ఇలా వేరే మంత్రిత్వ శాఖ గురించి బహిరంగంగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం పై అప్పట్లో పెద్ద చర్చే జరిగింది. ఇప్పుడు ఆయనకు సంబంధించిన శాఖలో నారా లోకేష్ ఎంట్రీ ఇవ్వడంపై అది కూడా జనసేన ప్లీనరీకి ఒక్కరోజు ముందు ఈ పరిణామం జరగడంతో ఏపీ రాజకీయాలు కొత్త చర్చ మొదలైంది. కానీ ఇంత ముఖ్యమైన విషయంలో పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించలేదు అనేది కాశీనాయన భక్తులకు అర్థం కావడం లేదు.ఉమ్మడి నెల్లూరు జిల్లా బెడుసుపల్లిలో 1895లో పుట్టిన కాశీ రెడ్డి బాల్యంలోనే ఆధ్యాత్మిక చింతనలో పడ్డారు. దేశంలోని అనేక తీర్థాలు పుణ్యక్షేత్రాలు సందర్శించి కాశి నాయనగా మారారు. ఆయన పేరు మీద రాష్ట్రంలో అనేక ఆశ్రమాలు వెలసాయి. కడప జిల్లాలోని బద్వేలు సమీపంలో ఉన్న ఆశ్రమం అతి ముఖ్యమైనది. ఇక్కడ నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుంది. దానికి సంబంధించిన ఏర్పాట్లు తాను బతికి ఉండగానే కాశి నాయన 104 ఏళ్ల వయస్సు లో 1999లో దేహం చాలించారు. ఆయన పేరు మీద అప్పటి ప్రభుత్వం ఒక మండలాన్ని కూడా ఏర్పాటు చేసింది. రాయలసీమ ప్రాంతంలో కాశీనాయనకు ఎంతో మంది భక్తులు ఉన్నారు. ఇప్పుడు అటవీ నిబంధనల పేరుతో ఆయన ఆశ్రమాన్ని అన్నదాన సత్రాన్ని అటవీ అధికారులు కూల్చేయడం పై ఆందోళన మొదలైంది. ప్రస్తుతం లోకేష్ ఎంట్రీ ఇవ్వడంతో ఆ ఆందోళన సద్దుమణిగినా అది పవన్ కళ్యాణ్ కు చెందిన శాఖ కావడంతో జనసేన దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు రాజకీయ పరిశీలకులు.

# తిరుమలలో నెయ్యి కష్టాలు

తిరుమల, మార్చి 13, (న్యూస్ పల్స్)తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ప్రసాదాలకు నెయ్యి సేకరణ రోజు రోజు కష్టంగా మారుతోంది. సరిపడా నెయ్యి అందుబాటులో లేకపోవడంతో ప్రసాదాల తయారీలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. మరోవైపు నెయ్యి కొరతను పసిగట్టిన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇతర సంస్థల నుంచి నెయ్యి సేకరణకు చర్యలు తీసుకుంటున్నారు.తిరుమల శ్రీవారి ప్రసాదం (లడ్డూ) అంటే ఇష్టపడని వారు ఉండరు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచ వ్యాప్తంగా శ్రీవారి ప్రసాదానికి ప్రియులు ఉన్నారు. శ్రీవారి ప్రసాదమంటే అమృతంగా భావించిన వారు ఉన్నారు. ఆ ప్రసాదం దొరకడం కూడా పూర్వ జన్మ శుక్రుతమనుకునేవారు కూడా ఉన్నారు. ప్రపంచ అభిమానులు ఉన్న ఈ శ్రీవారి ప్రసాదం తయారీ చేయడానికి కీలకమైన పదార్థం నెయ్యి ఇప్పుడు తగినంత అందుబాటులో లేదు. నెయ్యి సేకరణ కష్టంగా మారింది. గత పది రోజులుగా టీటీడీ ఆధీనంలో ఉన్న తిరుమలతో పాటు తిరుపతి, పరిసర ఆలయాలకు సరిపడా నెయ్యి సరఫరా జరగటం లేదు. దీంతో శ్రీవారి ప్రసాదం తయారీలో ఇబ్బందులు తలెత్తున్నాయి.శ్రీవారి ప్రసాదం విషయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పెద్ద ఎత్తున రగడ జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని ప్రకటన చేశారు. దీంతో ఈ అంశం రాష్ట్రంలో సంచలనం అయింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ ఏకంగా దీక్ష చేయడం, అలాగే తిరుమల వెళ్లి బహిరంగ సభ పెట్టి సనాతన ధర్మ పరిరక్షణను కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా తిరుమల వెళ్తానని ప్రకటించడం, అప్పుడు డిక్లరేషన్ అంశం తెరపైకి రావడం, ఆ తరువాత అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ఆయన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల వెళ్లి ప్రమాణం చేయడం, పోలీసులు అడ్డుకోవడం ఇలా కొన్ని రోజుల పాటు రాష్ట్రంలో ఇదే అంశం చర్చ జరిగింది. అయితే చివరికి సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో రాష్ట్రంలో చర్చకు ఫుల్‌స్టాప్ పడింది. ప్రస్తుతానికి సీబీఐ నేతృత్వంలోని సిట్ విచారణ జరుపుతుంది.ప్రస్తుతం శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీకి వాడే నెయ్యి కొరత ఏర్పడింది. తిరుమలలో రోజూ ప్రసాదాల తయారీకి 14 టన్నుల నెయ్యి అవసరం అవుతుంది. ప్రస్తుతం టీటీడీకి కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ (కేఎంఎఫ్), ఢిల్లీకి చెందిన ఆల్ఫా కంపెనీలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కెఎంఎఫ్ నుంచి వచ్చే ఒక్కొక్క లారీలో 40 నుంచి 50 టన్నుల నెయ్యి ఉంటుంది. దీని నాణ్యతను ల్యాబ్‌లో నిర్ధారించేందుకు దాదాపు రోజున్నర (36 గంటల) పడుతుంది.గతంలో టీటీడీ నెయి నిల్వ కేంద్రంలో ముందస్తుగా 40 నుంచి 50 టన్నుల నెయ్యి నిల్వ చేయడంతో కొరత సమస్య రాలేదు. కానీ ప్రస్తుతం అలా జరగటం లేదు. ముందస్తు నిల్వ కింద నెయ్యిని నిల్వ చేయటం లేదు. ఇటీవలి ఒక రోజు నెయ్యి సరఫరా ఆలస్యమైంది.

# స్పోర్ట్స్ న్యూస్

## ట్రైన్ హైజాక్ ప్రాంతంలో టీమిండియా ఎన్ని మ్యాచులు ఆడిందో తెలుసా?



ప్రస్తుతం పాకిస్థాన్, ఆ దేశ ప్రావిన్స్ బలోచిస్థాన్.. ఈ రెండూ వార్తల్లో చర్చనీయాంశంగా మారాయి. అందుకు కారణం ట్రైన్ హైజాక్. పాకిస్థాన్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు ప్రయాణికుల రైలును హైజాక్ చేయడంతో.. ఈ సంఘటన అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే ఇప్పుడీ సంఘటన భారత క్రికెట్ వర్గాల్లోనూ మరింత తీవ్ర చర్చకు దారి తీసింది. ఎందుకంటే రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025 పాకిస్థాన్ లోనే జరగడమే ఇందుకు కారణం. కానీ భారత ఆటగాళ్లు మాత్రం తమ మ్యాచుల వరకు దుబాయ్ లోనే ఆడి విజయంతో ముగించారు. భద్రతా కారణాల వల్ల మన ప్రభుత్వం భారత జట్టును అక్కడికి పంపించలేదు.అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం మన ఆటగాళ్లు పాకిస్థాన్ వెళ్లి ఉంటే, అదే సమయంలో అలాంటి హైజాక్ సంఘటన చోటు చేసుకుని ఉంటే.. పరిస్థితి ఎలా ఉండేదా? అని భారత క్రికెట్ అభిమానులు ఊహించుకుంటున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం మనోళ్లు పాకిస్థాన్ కు వెళ్లకపోవడమే మంచిది అయిందని అంతా దేవుడికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నారు. ఇదే సమయంలో మరికొంతమంది క్రికెట్ అభిమానులు.. ట్రైన్ హైజాక్ అయిన బలోచిస్థాన్‌లో ఏమైనా అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాలు ఉన్నాయా? మ్యాచులు ఏమైనా జరిగాయా? అసలు టీమిండియా ప్లేయర్స్ గతంలో అక్కడ ఎప్పుడైనా ఆడారా? అని ఆరా తీస్తున్నారు. వాటికి సమాధానాలను మనం ఇప్పుడు తెలుసుకుందాం.బలోచిస్థాన్‌లో రెండు ప్రధాన స్టేడియాలు ఉన్నాయి. ఆ రెండు కెట్టాలో ఉన్నాయి. ఒకటి ఆయూబ్ నేషనల్ స్టేడియం, మరొకటి బుగ్టి స్టేడియం. అక్కడే అంతర్జాతీయ మ్యాచులు నిర్వహిస్తారు. గ్వాదర్ అనే మరో క్రికెట్ స్టేడియం ఉన్నప్పటికీ.. అందులో కేవలం లీగ్ లేదా దేశవాళీ క్రికెట్ మ్యాచులు మాత్రమే నిర్వహిస్తారు.మహానగరం హైదరాబాద్‌లో విజయోత్సవ సంబరాలు – పోలీసులు లాఠీ ఛార్జ్!”మహానగరం హైదరాబాద్‌లో విజయోత్సవ సంబరాలు – పోలీసులు లాఠీ ఛార్జ్!”ఆయూబ్, బుగ్టి స్టేడియాల్లో మొత్తంగా కలిపి 3 వన్డే మ్యాచులు జరిగాయి. రెండు వన్డే మ్యాచులు ఆయూబ్ స్టేడియంలో జరగగా, మరొకటి బుగ్టి మైదానంలో నిర్వహించారు. ఆ రెండు మైదానాల్లోనూ 1996 తర్వాత మళ్లీ అంతర్జాతీయ మ్యాచులు జరగలేదు.బలోచిస్థాన్ లో భారత జట్టు రెండు వన్డే మ్యాచులు ఆడింది. ఆయూబ్ స్టేడియం వేదికగా తొలి మ్యాచ్ పాకిస్థాన్ పై ఆడింది. 1978 అక్టోబర్ 1వ తేదీన ఈ మ్యాచ్ నిర్వహించారు. ఈ పోరులో 4 పరుగులు తేడాతో విజయం సాధించిన భారత జట్టుకు బిషాన్ సింగ్ బేడీ నాయకత్వం వహించారు. 51 పరుగులు సాధించడంతో పాటు 2 వికెట్లు తీసిన మోహిందర్ అమరనాథ్ మ్యాన్ ఆఫ్ మ్యాచ్ అవార్డును అందుకున్నారు. ఈ మ్యాచ్ తోనే దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ వన్డే అరంగేట్రం చేశారు.ఎౌఆ లబ ఔజి: ఆ ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది: మిచెల్ సాంట్నర్”ఎౌఆ లబ ఔజి: ఆ ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది: మిచెల్ సాంట్నర్”ఆయూబ్ స్టేడియంలోనే రెండో వన్డే మ్యాచ్ ను 1984 అక్టోబర్ 12న ఆడింది భారత్. సునీల్ గావస్కర్ అప్పుడు నాయకత్వం వహించారు. ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ 46 పరుగులు తేడాతో గెలిచింది. ఇక మూడో మ్యాచ్ పాకిస్థాన్ – జింబాబ్వే మధ్య 1996 అక్టోబర్ 30న బుగ్టి స్టేడియం వేదికగా జరగగా.. ఇందులో పాక్ జట్టు 3 వికెట్ల తేడాతో గెలిచింది. ఇదే బుగ్టి స్టేడియంలో మొదటి, ఆఖరి అంతర్జాతీయ మ్యాచ్.

## భీకరంగా ముంబై ఇండియన్స్.. తుది జట్టు అంచనా ఇదే!

ఆరంభంలో ఇబ్బంది పడటం.. మధ్యలో పుంజుకోవడం.. చివర్లో చెలరేగి ఆడడం... ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్)లో ముంబై ఇండియన్స్ శైలి ఇది. ఆటలోనే కాదు టైటిల్స్ నెగ్గడంలోనూ ఆ జట్టు తీరు అదే. తొలి ఐదు సీజన్లలో ఒకేసారి ఫైనల్ వరకూ వచ్చిన ముంబై ఇండియన్స్.. తర్వాతి 8 సీజన్లలో ఏకంగా 5 టైటిల్స్ నెగ్గింది. ఈ ఐదు ట్రోఫీలు రోహిత్ శర్మ సారథ్యంలోనే రావడం విశేషం.అయితే ఐపీఎల్ 2022 మెగా వేలం తర్వాత ముంబై ఆధిపత్యానికి బ్రేక్ పడింది. దాంతో గత 3 సీజన్లలో ముంబై దారుణంగా విఫలమైంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో అయితే పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచిన ముంబై ఇండియన్స్.. 2023లో మెరుగైన ప్రదర్శన చేసినా ప్లేఆఫ్స్‌కే పరిమితమైంది. కానీ గతేడాది పేలవ ప్రదర్శనతో అట్టడుగు స్థానంలో నిలిచింది.రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు సారథ్య బాధ్యతలు అప్పజెప్పడం ముంబై ఇండియన్స్ ఓటమికి కారణమైంది. అయినా హార్దిక్‌నే కెప్టెన్‌గా కొనసాగించింది. అయితే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు కోర్ టీమ్‌ను అంటిపెట్టుకున్న ముంబై ఇండియన్స్.. వేలంలో జట్టుకు కావాల్సిన ఆటగాళ్లను కొనుగోలు చేసింది. భారత స్టార్ ఆటగాళ్లతోనే ముంబైకి సగం బలం రాగా.. బలహీనతలను వేలంలో అధిగమించింది. దాంతోనే పేపర్‌పై చాలా భీకరంగా కనబడుతోంది. మార్చి 23న చెన్నై వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో ముంబై ఇండియన్స్ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది.రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రాలతో బలమైన కోర్ టీమ్‌జస్‌ప్రీత్ బుమ్రా, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్‌లతో పటిష్టంగా ఉన్న పేస్ విభాగంస్పెషలిస్ట్ స్పిన్ ఆల్‌రౌండర్‌గా మిచెల్ సాంట్నర్ ఉండటంవిల్ జాక్స్, ర్యాన్ రికెల్టన్ వంటి విధ్వంసకర బ్యాటర్లు ఉండటంముంబై ఇండియన్స్ బలహీనతలు..స్పెషలిస్ట్ ఇండియన్ స్పిన్నర్ లేకపోవడం. కర్ణ్ శర్మపై నమ్మకం ఉంచలేని పరిస్థితి.మిచెల్ సాంట్నర్‌కు ఐపీఎల్ ఆడిన అనుభవం పెద్దగా లేకపోవడంజస్‌ప్రీత్ బుమ్రాకు ఫిట్‌నెస్ సమస్యలుఓవర్‌సీస్ ఆటగాళ్ల కుదింపుబ్యాకప్ ఇండియన్ పేసర్లు, బ్యాటర్లు లేకపోవడంటీమ్ కాంబినేషన్..విల్ జాక్స్, రోహిత్ శర్మ ఓపెనర్లుగా బరిలోకి దిగే అవకాశం ఉంది. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా మిడిలార్డర్‌లో ఆడనుండగా.. రాబిన్ మింజ్ వికెట్ కీపర్‌గా బరిలోకి దిగనున్నాడు. అల్లా గజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్



స్పిన్నర్లుగా ఆడనుండగా.. దీపక్ చాహర్, జస్‌ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బౌల్ట్ పేస్ విభాగాన్ని నడిపించనున్నారు. నమన్ ధీర్, కర్ణ్ శర్మ, గజన్‌ఫర్‌లను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించవచ్చు. ర్యాన్ రికెల్టన్‌కు తుది జట్టులో అవకాశం ఇవ్వాలనుకుంటే విల్ జాక్స్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు. అప్పుడు గజన్‌ఫర్ బెంచ్‌కు పరిమితమవుతాడు.

ముంబై ఇండియన్స్ తుది జట్టు(అంచనా)

విల్ జాక్స్/ర్యాన్ రికెల్టన్, రోహిత్ శర్మ, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), రాబిన్ మింజ్ (కీపర్), మిచెల్ సాంట్నర్, అల్లా ఘజన్‌ఫర్, ట్రెంట్ బౌల్ట్, దీపక్ చాహర్, జస్ప్రీత్ బుమ్రా.

ఇంపాక్ట్ ప్లేయర్స్: కర్ణ్ శర్మ, నమన్‌ధీర్, గజన్‌ఫర్

ముంబై ఇండియన్స్ పూర్తి జట్టు:

హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కర్ణ్ శర్మ, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, అల్లా గజన్‌ఫర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, క్రిష్ణన్ శ్రిజిత్, రాజ్ బవా, సత్యనారాయణ రాజు, అర్జున్ టెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, విగ్నేష్ పుతుర్.


## ఐదుగురు కీలక ఆటగాళ్లు దూరం.. వీరిలో ముగ్గురు భారత్ నుంచే!

మరో 9 రోజుల్లో ఐపీఎల్ 2025 ప్రారంభం కానుంది. మార్చి 22నుంచి షురూ కానున్న ఈ మెగా లీగ్ లో.. టైటిల్ సాధించడమే లక్ష్యంగా ఈ సారి కూడా 10 జట్లు పోటీ పడుతున్నాయి. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు – కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరగనుంది. అయితే న్యూస్ 18 కథనం ప్రకారం.. ఈ సీజన్ లో పలువురు కీలక ఆటగాళ్లు గాయాల కారణంగా తప్పుకుంటున్నారని తెలిసింది. మరి కొంతమంది ఆడతారా లేదా అనేది అనుమానంగా మారింది. ఇంతకీ వారెవరంటే?లఖ్‌నవూ సూపర్ జెయింట్స్.. పేసర్ మయాంక్ యాదవ్‌ను రూ.11 కోట్లకు రిటైన్ చేసుకుంది. దిల్లీకి చెందిన ఈ ఫాస్ట్ బౌలర్.. ఐపీఎల్ 2025 ఫస్ట్ హాఫ్ సీజన్ కు అందుబాటులో ఉండడని తెలిసింది. ప్రస్తుతం అతడు నడుము గాయం నుంచి కోలుకుంటున్నాడని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. బెంగళూరులోని ఃఅఅఎ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ మొదలు పెట్టాడని సమాచారం అందింది.ఇండియన్ ఫాస్ట్



బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను ముంబయి ఇండియన్స్ రూ.18 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఇతడు లోయర్ బ్యాక్ ఇంజూరి కారణంగా 2025 జనవరి 5 నుంచి ఆటకు దూరంగా ఉంటున్నాడు. అయితే అతడు రీసెంట్ గానే తిరిగి బౌలింగ్ సాధన ప్రారంభించాడు. కానీ ఈ ఐపీఎల్ మొదటి రెండు వారాలు అందుబాటులో ఉండడని తెలిసింది.మార్చి 23న చిదంబరం స్టేడియం వేదికగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌కు ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉండడు. గత సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన ముంబయి ఆఖరి గ్రూప్–స్టేజ్ మ్యాచ్‌లో స్లో ఓవర్–రేట్ కారణంగా ఒక మ్యాచ్ సస్పెండ్ అయ్యాడు హార్దిక్. ఆ సస్పెండ్.. ఈ ఐపీఎల్ సీజన్ మొదటి మ్యాచ్‌కు వర్తిస్తుంది.

## ఐపీఎల్‌లో ఆడేందుకు మిచెల్ మార్ష్‌కు గ్రీన్ సిగ్నల్..! కేవలం బ్యాట్స్‌మెన్‌గా లక్నో తరఫున బరిలోకి..!




ఐపీఎల్–2025 సీజన్‌లో ఆడేందుకు ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్ అనుమతి లభించింది. అయితే, కేవలం బ్యాట్స్‌మెన్‌గా మాత్రమే ఆడనున్నాడు. ఈ సీజన్‌లో మిచెల్ మార్ష్ లక్నో సూపర్‌జెయింట్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో ఆడుతాడా? లేదా? అన్నది అనుమానాస్పదంగా ఉండగా.. నిపుణులతో చర్చించిన తర్వాత లక్నో జట్టు తరఫున ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లుగా ఓ నివేదిక పేర్కొంది. రీహాబిలిటేషన్, వైద్య పరీక్షల అనంతరం ఈ ఆల్‌రౌండర్‌కు షరతులతో కూడిన అనుమతి వచ్చింది. అతను బౌలింగ్ చేయొద్దని.. ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో వీపుపై ఎక్కువగా ఒత్తిడిపడకుండా చూసుకోవాలని స్పెషలిస్ట్ అడ్వైజ్ ఇచ్చాడు.ఈ క్రమంలో మిచెల్ మార్ష్ కేవలం లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే ఆడనున్నాడు. మార్ష్ చాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఈ ఆల్‌రౌండర్ లేకపోవడంతో ఆ లోటు కనిపించింది. గత కొంతకాలంగా పరిమిత ఓవర్ల క్రికెటర్‌లో మార్ష్ కీలక సభ్యుడిగా కొనసాగుతున్నాడు. మార్ష్ బ్యాటింగ్, బౌలింగ్‌లో ఇబ్బందుపడుతున్న నేపథ్యంలో భారత్‌తో జరిగిన బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో తుది జట్టు నుంచి తప్పించారు. అతని స్థానంలో బ్యూ వెబ్‌స్టర్‌కు చోటు కల్పించారు. మిచెల్ మార్ష్ జనవరిలో జరిగిన బిగ్ బాష్ లీగ్‌లో కేవలం ఒక మ్యాచ్ మాత్రమే ఆడాడు. ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉన్నాడు. తాజాగా ఐపీఎల్‌లో ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

## వాకింగ్ బూట్‌తో రాహుల్ ద్రావిడ్.. ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్న ఆర్ఆర్ కోచ్..



జైపూర్: రాజస్థాన్ రాయల్స్ కోచ్ రాహుల్ ద్రావిడ్ గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ యేటి ఐపీఎల్ సీజన్ ఈనెల 22వ తేదీ నుంచి ప్రారంభంకానున్న నేపథ్యంలో.. అతను ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. అయితే ఎడమ కాలుకు .. మెడికల్ వాకింగ్ బూట్ వేసుకుని అతను గ్రౌండ్‌కు వచ్చాడు. జైపూర్‌లో జరుగుతున్న ట్రైనింగ్ క్యాంపుకు.. వాకింగ్ బూట్‌తోనే వచ్చాడు. వారం క్రితం బెంగుళూరులో క్లబ్ క్రికెట్ ఆడుతున్న సమయంలో రాహుల్ ద్రావిడ్ గాయపడ్డాడు. రాజస్థాన్ రాయల్స్ రాహుల్ ద్రావిడ్‌కు చెందిన వీడియోను పోస్టు చేసింది. ద్రావిడ్ త్వరగా కోలుకుంటున్నట్లు ఆ పోస్టులో చెప్పారు.ఎడమ కాలుకు వాకింగ్ బూట్ ఉన్నా.. ద్రావిడ్ మాత్రం చురుకుగా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఆ జట్టు క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేశ్యాడు. కొందరు ఆటగాళ్లతో డిస్కషన్ చేశాడు. రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్‌తో ముచ్చటించాడు. బుధవారం జరిగిన శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిగా వీక్షించాడు ద్రావిడ్. సోషల్ మీడియా యూజర్లు ద్రావిడ్ కమిట్‌మెంట్‌ను మెచ్చుకున్నారు.టీమిండియా మాజీ క్రికెటర్, హెచ్ కోచ్ ద్రావిడ్.. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన కేఎస్సీఏ గ్రూప్ 1 విజిన్ లీగ్ మ్యాచ్‌లో ఆడాడు. ఆ మ్యాచ్‌లో అతని కుమారుడు అన్వయ్‌తో కలిసి అతను ఫీల్డ్‌లోకి దిగాడు. విజయ క్రికెట్ క్లబ్ తరఫున అతను 50 ఓవర్ల మ్యాచ్ ఆడాడు. ఆ మ్యాచ్‌లో ద్రావిడ్ 6వ స్థానంలో బ్యాటింగ్ చేశాడు. 8 బంతుల్లో 10 రన్స్ చేశాడు. ద్రావిడ్, అన్వయ్ అయిదో వికెట్‌కు 17 రన్స్ జోడించారు. ఆ తర్వాత మరో సారి రెండవ మ్యాచ్ ఆడుతున్న సమయంలో ద్రావిడ్ గాయపడ్డాడు. కుమారుడు అన్వయ్‌తో కలిసి క్రీజ్‌లో ఉన్నప్పుడే ద్రావిడ్ కాలికి గాయమైంది.

## చరిత్ర సృష్టించిన జియో హాట్‌స్టార్ – భారత్, చైనా జనాభాను దాటేసిన ఛాంపియన్స్ ట్రోఫీ వ్యూస్

ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సంచలన రికార్డ్ సాధించింది. రీసెంట్‌గానే ఫైనల్ మ్యాచ్ వ్యూస్‌తో సరికొత్త రికార్డ్ సృష్టించిన జియో హాట్‌స్టార్.. ఇప్పుడు మొత్తం ఛాంపియన్స్ ట్రోఫీ సీజన్‌తోనే సంచలనం క్రియేట్ చేసింది. వ్యూస్ పరంగా ఏకంగా యావత్ భారత్–చైనా జనాభా సంఖ్యను దాటేసింది.ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 వరకు




ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సాగింది. 1996 తర్వాత తొలిసారి ఐసీసీ ఈవెంట్ ను పాక్ హోస్ట్ చేయడం ఇదే తొలిసారి. అలానే అఫ్ఘానిస్థాన్ కు ఇదే తొలి ఛాంపియన్స్ ట్రోఫీ కావడం మరో విశేషం. అయితే ఈ ప్రతిష్టాత్మక మెగా ట్రోఫీని జియోస్టార్.. స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్స్ లో ప్రసారం చేసింది. అలానే జియో హాట్‌స్టార్ వెబ్‌సైట్, అప్లికేషన్‌లోనూ లైవ్ స్ట్రీమింగ్ చేసింది. తద్వారా కొత్త ఇండస్ట్రీ రికార్డ్ సాధించింది. మొత్తం టోర్నమెంట్ ద్వారా 540.3 కోట్ల వ్యూస్ అందుకుంది. ఇది 11వేల కోట్ల మినిట్స్ తో సమానం. ఓ దశలో అత్యధికంగా ఒకేసారి 6.2 కోట్ల మంది ఈ ఛాంపియన్స్ ట్రోఫీని వీక్షించారు.హిందీ భాష మాట్లాడే ప్రాంతాల నుంచి .. లైవ్ స్ట్రీమింగ్ ప్లాట్ ఫామ్ ద్వారా ఛాంపియన్స్ ట్రోఫీకి 38 శాతం వ్యూస్ వచ్చాయి. ఈ ప్రాంతాల్లో ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, పంజాబ్, హరియాణా ఉన్నాయి. కాగా, భారత్ – కివీస్ ఫైనల్ మ్యాచ్ కు మొత్తంగా 90 కోట్లకు పైగా వ్యూస్ వచ్చాయి. అంతకుముందు ఈ ఛాంపియన్స్ ట్రోఫీలోని భారత్ – పాక్ మ్యాచ్ కు 60 కోట్ల వరకు వీక్షణలు వచ్చాయి.

# థైరాయిడ్ సమస్యలను తగ్గించే సూపర్ డ్రింగ్స్ ఇవే!

థైరాయిడ్ గ్రంథి మన శరీరంలో ఒక ముఖ్యమైన భాగం. ఇది మన జీవక్రియను నియంత్రించడంలో, శక్తిని ఉత్పత్తి చేయడంలో, శరీర ఉష్ణోగ్రతను సమతుల్యం చేయడంలో , అనేక ఇతర ముఖ్యమైన శారీరక ప్రక్రియలలో సహాయపడుతుంది. థైరాయిడ్ గ్రంథి సరిగా పనిచేయనప్పుడు, అది అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. హైపోథైరాయిడిజం (థైరాయిడ్ తక్కువ పనితీరు), హైపర్‌థైరాయిడిజం (థైరాయిడ్ ఎక్కువ పనితీరు) వంటి పరిస్థితులు చాలా సాధారణం. చాలా మంది ప్రజలు థైరాయిడ్ సమస్యల కోసం వైద్య చికిత్సను తీసుకుంటున్నప్పటికీ, సహజసిద్ధమైన పద్ధతుల ద్వారా థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి కూడా ఆసక్తి చూపుతున్నారు. నేచురల్ డ్రింక్స్ అలాంటి సహజసిద్ధమైన మార్గాలలో ఒకటి. కొన్ని రకాల పానీయాలు థైరాయిడ్ గ్రంథి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా వాటిలో ఉండే పోషకాలు , యాంటీఆక్సిడెంట్ల కారణంగా. అయితే, నేచురల్ డ్రింక్స్ వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదని గుర్తుంచుకోవడం ముఖ్యం. థైరాయిడ్ సమస్యలు తీవ్రంగా ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం



చాలా అవసరం. థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడే నేచురల్ డ్రింక్స్ : నీరు శరీరానికి తగినంత నీరు త్రాగడం చాలా ముఖ్యం. డీహైడ్రేషన్ శరీరంలోని అన్ని వ్యవస్థలపై, ముఖ్యంగా థైరాయిడ్ గ్రంథి పనితీరుపై ప్రభావం చూపుతుంది. నీరు శరీర కణాలకు పోషకాలను సరఫరా చేయడానికి , వ్యర్థాలను తొలగించడానికి సహాయపడుతుంది. రోజూ తగినంత నీరు త్రాగడం ద్వారా థైరాయిడ్ గ్రంథి యొక్క సాధారణ పనితీరును నిర్వహించడంలో సహాయపడుతుంది. సాధారణంగా రోజుకు కనీసం 8-10 గ్లాసుల నీరు త్రాగమని సిఫార్సు చేయబడింది. మీ శరీర అవసరాలకు అనుగుణంగా ఈ పరిమాణం మారవచ్చు. నిమ్మరసం నీరు : నిమ్మరసం నీరు విటమిన్ సి , యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది . యాంటీఆక్సిడెంట్లు కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుందని సూచిస్తున్నాయి. ఉదయం ఖాళీ కడుపుతో గోరువెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి త్రాగడం థైరాయిడ్ ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి , శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కూడా సహాయపడుతుంది.' అల్లం టీ అల్లం శక్తివంతమైన శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంది. థైరాయిడ్ గ్రంథిలో శోథం థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. అల్లం టీ తాగడం వల్ల శరీరంలో శోథం తగ్గుతుంది . థైరాయిడ్ గ్రంథి పనితీరు మెరుగుపడుతుంది. అల్లంలో జింజెరోల్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది యాంటీఆక్సిడెంట్ , శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటుంది. అల్లం టీ జీర్ణక్రియను మెరుగుపరచడానికి, వికారం తగ్గించడానికి కూడా సహాయపడుతుంది. మీరు ఇంట్లో అల్లం టీని సులభంగా తయారు చేసుకోవచ్చు. కొన్ని అల్లం ముక్కలను నీటిలో వేసి మరిగించి, వడకట్టి త్రాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె, నిమ్మరసం కూడా కలుపుకోవచ్చు. పసుపు పాలు లేదా పసుపు టీ ( పసుపులో కుర్కుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది శక్తివంతమైన శోథ నిరోధక , యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంటుంది. థైరాయిడ్ గ్రంథిలో శోథం , ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో పసుపు సహాయపడుతుంది. ఆటో ఇమ్యూన్ థైరాయిడ్ పరిస్థితులైన హాషిమోటోస్ థైరాయిడిటిస్ , గ్రేవ్స్ వ్యాధి ఉన్నవారికి పసుపు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పసుపు పాలు లేదా పసుపు టీ తాగడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యం మెరుగుపడుతుంది. పసుపు పాలు కోసం, గోరువెచ్చని పాలలో కొద్దిగా పసుపు పొడి , మిరియాల పొడి కలిపి త్రాగాలి. పసుపు టీ కోసం, నీటిలో పసుపు పొడి , మిరియాల పొడి వేసి మరిగించి వడకట్టి త్రాగాలి. గ్రీన్ టీ గ్రీన్ టీ యాంటీఆక్సిడెంట్లకు గొప్ప మూలం, ముఖ్యంగా కాటెచిన్స్. కాటెచిన్స్ ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడంలో మరియు కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. కొన్ని అధ్యయనాలు గ్రీన్ టీ థైరాయిడ్ హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. గ్రీన్ టీ జీవక్రియను పెంచడానికి , బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉన్న చాలా మంది వ్యక్తులు బరువు పెరగడంతో ఇబ్బంది పడుతుంటారు. గ్రీన్ టీ తాగడం వల్ల బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. రోజుకు 2-3 కప్పుల గ్రీన్ టీ తాగడం థైరాయిడ కొబ్బరి నీరు కొబ్బరి నీరు సహజ ఎలక్ట్రోలైట్ల యొక్క గొప్ప మూలం. ఎలక్ట్రోలైట్లు శరీరంలో ద్రవ సమతుల్యతను నిర్వహించడానికి మరియు నరాల, కండరాల పనితీరును మెరుగుపరచడానికి అవసరం. థైరాయిడ్ సమస్యలు ఉన్నప్పుడు ఎలక్ట్రోలైట్ల సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. కొబ్బరి నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ల సమతుల్యతను పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, కొబ్బరి నీరు సహజంగా తీపిగా ఉంటుంది. రిఫ్రెష్‌గా ఉంటుంది. ఇది చక్కెర పానీయాలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయం. వ్యాయామం తర్వాత లేదా వేసవి కాలంలో కొబ్బరి నీరు తాగడం చాలా మంచిది. బీట్‌రూట్ జ్యూస్ బీట్‌రూట్ జ్యూస్ నైట్రేట్లకు గొప్ప మూలం. నైట్రేట్లు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. మంచి రక్త ప్రవాహం థైరాయిడ్ గ్రంథికి పోషకాలను , ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి అవసరం. అంతేకాకుండా, బీట్‌రూట్ జ్యూస్‌లో యాంటీఆక్సిడెంట్లు , విటమిన్లు కూడా ఉంటాయి, ఇవి థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మీరు ఇంట్లో బీట్‌రూట్ జ్యూస్‌ను సులభంగా తయారు చేసుకోవచ్చు. కొన్ని బీట్‌రూట్‌లను , మీకు కావాలంటే కొన్ని క్యారెట్లు, అల్లం ముక్కలను కలిపి జ్యూస్ చేసి త్రాగాలి. ఒటలవతీబితిబవఎవనిబి క్రాన్బెర్రీ జ్యూస్ క్రాన్బెర్రీ జ్యూస్ యాంటీఆక్సిడెంట్లకు, విటమిన్ సి కి గొప్ప మూలం. ఇది మూత్రనాళ సంక్రమణలను నివారించడానికి , రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కొన్ని అధ్యయనాలు క్రాన్బెర్రీ జ్యూస్ థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుందని సూచిస్తున్నాయి. అయితే, చక్కెర కలపని క్రాన్బెర్రీ జ్యూస్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర ఆరోగ్యానికి హానికరం మరియు థైరాయిడ్ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుంది. థైరాయిడ్ ఆరోగ్యానికి మద్దతు ఇచ్చే ఇతర విషయాలు: నేచురల్ డ్రింక్స్‌తో పాటు, థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి మీరు ఇతర సహజసిద్ధమైన పద్ధతులను కూడా అనుసరించవచ్చు. అయోడిన్, సెలీనియం, జింక్ మరియు విటమిన్ డి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం థైరాయిడ్ ఆరోగ్యానికి చాలా ముఖ్యం. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తికి అవసరం. సెలీనియం, జింక్ థైరాయిడ్ హార్మోన్ల మార్పిడికి , యాంటీఆక్సిడెంట్ రక్షణకు అవసరం. విటమిన్ డి రోగనిరోధక శక్తిని, థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక ఒత్తిడి థైరాయిడ్ పనితీరును దెబ్బతీస్తుంది. యోగా, ధ్యానం, ఇతర విశ్రాంతి పద్ధతుల ద్వారా ఒత్తిడిని నిర్వహించడం చాలా ముఖ్యం. రోజుకు 7-8 గంటలు నిద్రపోవడం థైరాయిడ్ ఆరోగ్యంతో సహా మొత్తం ఆరోగ్యానికి చాలా అవసరం. నిద్ర శరీర కణాలను పునరుత్పత్తి చేయడానికి, హార్మోన్ల సమతుల్యతను నిర్వహించడానికి సహాయపడుతుంది. రెగ్యులర్ వ్యాయామం జీవక్రియను పెంచడానికి, బరువును నియంత్రించడానికి, ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. ఇవన్నీ థైరాయిడ్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నేచురల్ డ్రింక్స్, సహజసిద్ధమైన పద్ధతులు థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి, కానీ అవి వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. మీకు థైరాయిడ్ సమస్యలు ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మరియు వారి సలహా మేరకు చికిత్స తీసుకోవడం చాలా ముఖ్యం. ఈ నేచురల్ డ్రింక్స్ మరియు పద్ధతులు వైద్య చికిత్సకు సహాయకారిగా మాత్రమే ఉపయోగపడతాయి. థైరాయిడ్ పనితీరును మెరుగుపరచడానికి అనేక నేచురల్ డ్రింక్స్ అందుబాటులో ఉన్నాయి. ఈ పానీయాలు పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి, ఇవి థైరాయిడ్ గ్రంథి యొక్క సాధారణ పనితీరుకు మద్దతు ఇస్తాయి. సమతుల్య ఆహారం, ఒత్తిడి నిర్వహణ, తగినంత నిద్ర మరియు వ్యాయామంతో పాటు ఈ నేచురల్ డ్రింక్స్‌ను తీసుకోవడం వల్ల థైరాయిడ్ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు మరియు మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అయితే, థైరాయిడ్ సమస్యలు తీవ్రంగా ఉంటే, వైద్య నిపుణుడిని సంప్రదించడం మరియు వారి సలహా మేరకు చికిత్స తీసుకోవడం చాలా అవసరం.


# బరువు పెరిగితే ఎముకలకు డేంజర్... జాగ్రత్త!

ఊబకాయం అనేక సమస్యలకు కారణం అవుతుంది. ఒక్కసారి బరువు పెరిగితే దానివల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్ అన్ని ఇన్ని కాదు. బరువు పెరగడం వల్ల శరీరంలో అనేక కొత్త అనారోగ్య సమస్యలు గూడుకట్టుకుంటాయి. బరువుతో ఎముకలకు సమస్య వచ్చి పడుతుంది. బరువుతో పాటు ఎముకల సమస్యలు చాలామంది చిన్న వయసునుండే వెన్నెముక సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అయితే దీనికి ప్రధాన కారణం వారి బరువే అని వైద్యులు చెబుతున్నారు. మన శరీరానికి వెన్నెముక ఉతాన్ని ఇస్తుంది. అధికంగా బరువు పెరిగినప్పుడు ఆ బరువు ప్రభావం ఒత్తిడిగా మారి వెన్నెముకపై పడుతుంది. అప్పుడు అది బలహీనపడుతుంది. దీని కారణంగా నడుము నొప్పి వంటి సమస్యలు వస్తాయి. నడుమునొప్పికి, వెన్నెముకపై ప్రభావానికి కారణం అదే మరీ ముఖ్యంగా ఆడవాళ్ళల్లో ఎముకలకు సంబంధించి ఆస్టియో పోరోసిస్ అనే ఎముకల వ్యాధి వస్తుంది. దీని కారణంగా ఆడవాళ్ళల్లో నడుము నొప్పి సాధారణంగా ఉంటుంది. ఇక మగవారిలో కూడా నడుపు నొప్పికి ముఖ్య కారణం అధిక బరువే. అధిక బరువు కారణంగా డిస్కులు ఒత్తిడికి గురవుతాయి. ఫలితంగా వారికి వెన్ను నొప్పి వస్తుంది వెన్నెముకలోని లోయర్ బ్యాక్ లో అధిక బరువు ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఎముకల ధృఢత్వానికి కావాల్సిన పోషకాల లోపం ఎక్కువగా బరువు ఉన్నప్పుడు అక్కడ ధృఢత్వం తగ్గుతుంది. ఎక్కువ దూరం నడవడానికి కూడా ఇబ్బంది పడతారు. ఇక బరువు ఎక్కువగా ఉన్నవారు తక్కువ తినాలని ఆలోచన చేస్తారు. ఆహారాన్ని తక్కువ తీసుకోవడం మాత్రమే కాకుండా, పోషకాలను కూడా తక్కువగా తీసుకుంటూ ఉంటారు. ఇలా చేయడం వల్ల ఎముకల ధృఢత్వానికి అవసరమయ్యే కాల్షియం, విటమిన్ డి, మెగ్నీషియం వంటివి లోపంగా మారుతుంది. ఔవలీబి ాబిజీఎ ంశ్రీబనీ ఖీవజీట అరుదైన అవకాశం ఇస్తున్న శని... ఏప్రిల్ నుంచి ఈ రాశులకు అఖండ ధనయోగం ఒబేసిటీతో ఎముకలకు డేంజర్ ఇలా.. జాగ్రత్త ఒబేసిటీ కారణంగా శరీరాన్ని ఎక్కువగా కదిలించలేకపోవడం వల్ల ఎముకలు, కీళ్లు నొప్పులు వస్తాయి. ఎముకలు పెళుసుగా మారడానికి ఇది కూడా ఒక కారణం. ఒబేసిటీ కారణంగా ఎముకలకు సంబంధించి సమస్యలు వస్తాయి. కాబట్టి బరువు తగ్గడానికి ప్రతి రోజు ఒక క్రమ పద్ధతిలో ప్రాక్టీస్ చేయాలి. రోజు వ్యాయామం చేయడంతో పాటు క్యాల్షియం ఎక్కువగా లభించే ఆహారాన్ని తీసుకోవాలి. సమస్య తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించాలి.



# అల్యూమినియం ఫాయిల్ ఆరోగ్యానికి హానికరమా? నిపుణులు ఏం చెబుతున్నారు.?

అల్యూమినియం ఫాయిల్.. ప్రతి వంటగదిలో కనిపించే ఒక సాధారణ వస్తువు. ఆహారాన్ని నిల్వ చేయడానికి, వేడి చేయడానికి, వంట చేయడానికి ఇలా ఎన్నో రకాలుగా మనకు ఇది ఉపయోగపడుతుంది. దీని సౌలభ్యం, తక్కువ ధర కారణంగా ఇది ప్రతి ఇంటిలో ఒక ముఖ్యమైన భాగంగా మారిపోయింది. కానీ, దీని వెనుక ఆరోగ్యపరమైన ఆందోళనలు కూడా ఉన్నాయి. అల్యూమినియం ఫాయిల్ వాడకం ఆరోగ్యానికి మంచిదేనా? దీని వల్ల దుష్ప్రభావాలు ఉన్నాయా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. అల్యూమినియం ఫాయిల్ ఉపయోగాలు: అల్యూమినియం ఫాయిల్ అనేక ప్రయోజనాలను కలిగి ఉంది. వంటగదిలో ఇది ఒక బహుముఖ సాధనంగా ఉపయోగపడుతుంది. అల్యూమినియం ఫాయిల్ ఆహారాన్ని గాలి, తేమ నుండి రక్షిస్తుంది, తద్వారా ఆహారం ఎక్కువ కాలం తాజాగా ఉంటుంది. మిగిలిపోయిన ఆహారాన్ని ఫాయిల్‌లో చుట్టి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయడం సాధారణం. ఫాయిల్‌లో చుట్టిన ఆహారాన్ని ఓవెన్‌లో లేదా గ్రిల్‌పై వేడి చేయడం సులభం. ఇది ఆహారం ఎండిపోకుండా వేడి చేయడంలో సహాయపడుతుంది. అల్యూమినియం ఫాయిల్‌ను బేకింగ్ , గ్రిల్లింగ్ వంటి వివిధ వంట పద్ధతుల్లో ఉపయోగిస్తారు. కూరగాయలు, చేపలు, మాంసం వంటి వాటిని ఫాయిల్‌లో చుట్టి వండటం వల్ల అవి తేమగా, రుచిగా ఉంటాయి. ఫాయిల్ ప్యాకెట్ వంటలు చాలా ప్రాచుర్యం పొందాయి. బేకింగ్ ట్రేలు లేదా గ్రిల్స్‌పై అల్యూమినియం ఫాయిల్ వేయడం వలన శుభ్రపరచడం సులభమవుతుంది. ఆహారం నేరుగా పాత్రలకు అంటుకోకుండా ఫాయిల్ అడ్డుకుంటుంది. అల్యూమినియం ఫాయిల్ వేడిని సమానంగా పంపిణీ చేయడంలో సహాయపడుతుంది. ఇది ఆహారం ఒకే విధంగా ఉడకడానికి తోడ్పడుతుంది. ఆరోగ్య సమస్యలు మరియు ఆందోళనలు:



అల్యూమినియం ఫాయిల్ అనేక ఉపయోగాలు ఉన్నప్పటికీ, దీని వాడకం ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని ఆందోళనలను కలిగిస్తుంది. ప్రధానంగా అల్యూమినియం ఆహారంలోకి చేరే అవకాశం గురించి చర్చ జరుగుతుంది. వంట చేసేటప్పుడు లేదా వేడి చేసేటప్పుడు, ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతల వద్ద, అల్యూమినియం ఫాయిల్ నుండి కొంత అల్యూమినియం ఆహారంలోకి లీచ్ అయ్యే అవకాశం ఉంది. ఇది ముఖ్యంగా ఆమ్ల , ఉప్పు కలిగిన ఆహారాలలో ఎక్కువగా జరుగుతుంది. టమోటా, నిమ్మకాయ, వెనిగర్ ఆధారిత ఆహారాలు అల్యూమినియం లీచింగ్‌ను పెంచుతాయి. ఖనీలివతీవట ఃఎ మన శరీరం కొంత మొత్తంలో అల్యూమినియంను సహజంగానే కలిగి ఉంటుంది. కానీ, అధిక మోతాదులో అల్యూమినియం తీసుకోవడం ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారికి ఇది మరింత ప్రమాదకరమని భావిస్తారు. అధిక అల్యూమినియం తీసుకోవడం వల్ల అల్జీమర్స్ వ్యాధి, ఎముకల బలహీనత, మరియు ఇతర నరాల సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. అల్యూమినియం నేరుగా ఈ వ్యాధులకు కారణమవుతుందా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. చాలామంది ప్రతిరోజు అల్యూమినియం ఫాయిల్‌ను ఆహార నిల్వ మరియు వంట కోసం ఉపయోగిస్తారు. దీర్ఘకాలం పాటు ఇలా చేయడం వల్ల శరీరంలో అల్యూమినియం స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. అల్యూమినియం లీచింగ్‌ను తగ్గించే మార్గాలు: అల్యూమినియం ఫాయిల్ వాడకం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేకపోయినా, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అల్యూమినియం లీచింగ్‌ను తగ్గించవచ్చు. టమోటా, సిట్రస్ పండ్లు, వెనిగర్, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారాలను అల్యూమినియం ఫాయిల్‌లో చుట్టి వండటం లేదా నిల్వ చేయడం మానుకోండి. ఆహారానికి , అల్యూమినియం ఫాయిల్‌కు మధ్య బేకింగ్ పేపర్ లేదా పార్చ్‌మెంట్ పేపర్‌ను ఒక అవరోధంగా ఉపయోగించండి. ఇది అల్యూమినియం లీచింగ్‌ను గణనీయంగా తగ్గిస్తుంది. బేకింగ్ పేపర్ - అల్యూమినియం ఫాయిల్ వంట సమయాన్ని తగ్గించడం , తక్కువ ఉష్ణోగ్రత వద్ద వండటం వలన అల్యూమినియం లీచింగ్ తగ్గుతుంది. ఆహార నిల్వ మరియు వంట కోసం అల్యూమినియం ఫాయిల్‌కు బదులుగా గాజు పాత్రలు, స్టెయిన్‌లెస్ స్టీల్ కంటైనర్లు లేదా సిలికాన్ వస్తువులను ఉపయోగించడం మంచిది. అల్యూమినియం ఫాయిల్‌ను రీసైకిల్ చేయడం పర్యావరణానికి మేలు చేస్తుంది. ఉపయోగించిన ఫాయిల్‌ను సరిగ్గా రీసైకిల్ బిన్‌లో వేయండి. నిపుణులు ఏం చెబుతున్నారంటే? అనేక ఆరోగ్య సంస్థలు , నిపుణులు అల్యూమినియం ఫాయిల్ వాడకంపై మిశ్రమ అభిప్రాయాలను కలిగి ఉన్నారు. కొన్ని అధ్యయనాలు అధిక మోతాదులో అల్యూమినియం తీసుకోవడం ప్రమాదకరమని హెచ్చరిస్తుండగా, మరికొన్ని సాధారణ ఉపయోగంలో అల్యూమినియం లీచింగ్ స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయని చెబుతున్నాయి. ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిశోధనల ప్రకారం, అల్యూమినియం ఫాయిల్‌ను సాధారణంగా, జాగ్రత్తగా ఉపయోగించడం ఆరోగ్యానికి పెద్ద ప్రమాదం కాదు. అయితే, ముఖ్యంగా ఆమ్ల మరియు ఉప్పు ఆహారాలతో వాడేటప్పుడు జాగ్రత్త వహించడం ముఖ్యం. బేకింగ్ పేపర్ ఉపయోగించడం, ప్రత్యామ్నాయాలను ఎంచుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మరింత సురక్షితంగా ఉండవచ్చు. అల్యూమినియం ఫాయిల్ వంటగదిలో చాలా ఉపయోగకరమైన వస్తువు అనడంలో సందేహం లేదు. ఇది ఆహారాన్ని నిల్వ చేయడానికి, వేడి చేయడానికి, వంట చేయడానికి సహాయపడుతుంది. అయితే, దీని వాడకం ఆరోగ్యానికి సంబంధించిన కొన్ని ఆందోళనలను కూడా కలిగిస్తుంది. ముఖ్యంగా అల్యూమినియం లీచింగ్, అధిక అల్యూమినియం తీసుకోవడం గురించి తెలుసుకోవడం అవసరం. జాగ్రత్తగా ,తెలివిగా అల్యూమినియం ఫాయిల్‌ను ఉపయోగించడం ద్వారా దాని ప్రయోజనాలను పొందవచ్చు . సంభావ్య నష్టాలను తగ్గించుకోవచ్చు. మీ ఆహారపు అలవాట్లు మరియు ఆరోగ్య పరిస్థితులను బట్టి, అల్యూమినియం ఫాయిల్ వాడకంపై మీరు ఒక తెలివైన నిర్ణయం తీసుకోవచ్చు. ఆరోగ్యకరమైన వంట మరియు ఆహార నిల్వ పద్ధతులను అనుసరించడం ఎల్లప్పుడూ ఉత్తమం.

# హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీసే ఆహార కలయికలు ఇవే .. ఎంత డేంజరంటే?

మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం, దాని సరైన పనితీరుకు హార్మోన్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ హార్మోన్లు మానసిక స్థితి, శక్తి స్థాయిలు, జీవక్రియ , పునరుత్పత్తి ఆరోగ్యం వంటి అనేక శారీరక ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, మనం తినే ఆహారాలు మన హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తాయి. కొన్ని ఆహార కలయికలు హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి, ఇది అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారితీసే ఆహార కలయికలు: చక్కెర , శుద్ధి చేసిన పిండి పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను వేగంగా పెంచుతాయి, ఇది ఇన్సులిన్ స్పైక్‌లకు దారితీస్తుంది. దీర్ఘకాలికంగా, ఇది ఇన్సులిన్ నిరోధకతకు దారితీస్తుంది, ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. అంతే కాకుండా పాల ఉత్పత్తులలో లాక్టోస్ అనే సహజ చక్కెర ఉంటుంది. చక్కెరతో కలిపినప్పుడు, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను మరింత పెంచుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది మరియు చర్మ సమస్యలను కూడా కలిగిస్తుంది. చక్కెర రెండూ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. కెఫిన్ కార్టిసాల్ స్థాయిలను కూడా పెంచుతుంది, ఇది ఒత్తిడి హార్మోన్. ఈ కలయిక హార్మోన్ల అసమతుల్యతకు, ఆందోళనకు దారితీస్తుంది. సోయాలో గోయిట్రోజెన్లు ఉంటాయి, ఇవి అయోడిన్ శోషణను అడ్డుకుంటాయి. అయోడిన్ థైరాయిడ్ హార్మోన్ ఉత్పత్తికి అవసరం. సోయా , అయోడిన్ కలిపి తీసుకోవడం థైరాయిడ్ హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది.ప్రాసెస్ చేసిన మాంసంలో సోడియం ఎక్కువగా ఉంటుంది. అధిక సోడియం తీసుకోవడం రక్తపోటును పెంచుతుంది, ఇది హార్మోన్ల



అసమతుల్యతకు దారితీస్తుంది. వేయించిన ఆహారాలలో ట్రాన్స్ ఫ్యాట్స్ ఉంటాయి, ఇవి ఇన్సులిన్ నిరోధకతకు, హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తాయి. మద్యం , చక్కెర రెండూ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. మద్యం కాలేయ పనితీరును కూడా దెబ్బతీస్తుంది, ఇది హార్మోన్ల జీవక్రియకు అవసరం. ఈ కలయిక హార్మోన్ల అసమతుల్యతకు, కాలేయ సమస్యలకు దారితీస్తుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు , ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోండి. చక్కెర, శుద్ధి చేసిన పిండి పదార్థాలను తగ్గించండి. ఆరోగ్యకరమైన కొవ్వులను ఎంచుకోండి. అవోకాడోలు, గింజలు , విత్తనాలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులను తీసుకోండి. ఒత్తిడిని తగ్గించండి. యోగా, ధ్యానం లేదా శ్వాస వ్యాయామాలు వంటి ఒత్తిడిని తగ్గించే పద్ధతులను ప్రయత్నించండి.




# యువ హీరోతో శ్రీలీల.. లవ్ హింట్ ఇచ్చిన తల్లి?



సినిమా ఇండస్ట్రీలో సహజంగానే సహ నటీనటుల మధ్య ప్రత్యేకమైన బాండింగ్ ఏర్పడుతుంది. ఒకే సినిమాలో కలిసి పనిచేసే సమయంలో గాఢమైన స్నేహం ఏర్పడటమో, అంతకుమించి సంబంధం కొనసాగించటమో తరచుగా చూస్తూనే ఉంటాం. ఇప్పుడు బాలీవుడ్ నటుడు కార్తిక్ ఆర్యన్, టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల మధ్య అలాంటి ప్రత్యేకమైన రిలేషన్ ఉందని సోషల్ మీడియాలో వార్తలు ఊపందుకున్నాయి. ఇటీవల బాలీవుడ్ వైపు యూ టర్న్ తీసుకున్న శ్రీలీల మంచి క్రేజ్ అందుకోవాలని చూస్తోంది. అయితే కార్తిక్ – శ్రీలీల జంటగా త్వరలో ఓ బాలీవుడ్ మూవీలో కనిపించబోతున్నారు. సంగీత నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి అనురాగ్ బసు దర్శకత్వం వహిస్తుండగా, ు సిరీస్ బ్యానర్‌పై నిర్మాణం జరుగుతోంది. ఆసక్తికరంగా, ఈ సినిమా ప్రముఖ హిట్ ఫ్రాంచైజీ ఆశికీ లో భాగం కావచ్చని వార్తలు వస్తున్నాయి. అయితే, ఈ క్రమంలో ఇద్దరు క్లోజ్ అయినట్లు బాలీవుడ్ మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. అయితే ఇది కేవలం సహజనటుల మధ్యా ఉన్న ఫ్రెండ్షిప్పా లేక నిజంగా డేటింగ్‌లో ఉన్నారా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే ఈ రూమర్స్‌కు బలమైన కారణం కార్తిక్ ఆర్యన్ తల్లి ఇటీవల చేసిన కొన్ని కామెంట్స్. 'ఐఫా' అవార్డ్స్ సందర్భంగా ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్, కార్తిక్ తల్లి మాలా తివారీని తన కొడుకు గురించి ప్రశ్నించారు. ఎలాంటి కోడలు కావాలి అని అడగడంతో.. ఆమె "మా ఇంటికి మంచి డాక్టర్ చదువుకున్న అమ్మాయి కోడలిగా రావాలి.. అని కోరుకుంటున్నాను" అంటూ ఆసక్తికరమైన సమాధానం ఇచ్చారు. ఈ సమాధానం వినగానే బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు చర్చ మొదలైంది. శ్రీలీల ప్రస్తుతం ఎంబీబీఎస్ చదువుతోన్న విషయం అందరికీ తెలిసిందే. గుంటూరు కారం షూటింగ్ సమయంలో ఆమె పరీక్షలకు కూడా హాజరయ్యారు. దీంతో కార్తిక్ తల్లి ఈ కామెంట్ శ్రీలీలను ఉద్దేశించిందా అనే అనుమానాలు మరింత బలపడుతున్నాయి. గతంలో కార్తిక్ కుటుంబం ఓ ప్రైవేట్ సెలబ్రేషన్ ఏర్పాటు చేసుకుంది. ఈ ఫ్యామిలీ ఈవెంట్‌లో శ్రీలీల కూడా పాల్గొని కుటుంబ సభ్యులతో సరదాగా గడిపిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇలాంటి సందర్భాలు ఒకరి గురించి మరొకరికి దగ్గరయ్యే అవకాశం కల్పిస్తాయి. కార్తిక్ ఫ్యామిలీ సెలబ్రేషన్‌లో శ్రీలీల ప్రత్యేకంగా హాజరవడం ఈ వార్తలపై మరింత డౌట్స్ క్రియేట్ చేసేలా మారాయి. ఇక సినిమా పరంగా చూస్తే, ఒకవేళ వీరి సినిమా ఆశికీ 3 అయితే, కార్తిక్ – శ్రీలీల మధ్య కెమిస్ట్రీ ఎలా ఉంటుందో చూడాలి. ఎందుకంటే, ఈ ఫ్రాంచైజీ గత చిత్రాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు లోను చేసినవి. మొత్తానికి, ఈ వార్త ఎంతవరకు నిజమో తెలియదు. కానీ బాలీవుడ్, టాలీవుడ్ సినీప్రేమికులు మాత్రం ఈ జోడీపై ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు.



# 'డ్రాగన్' స్టార్ తెలుగు మైత్రి విశేషాలు..!


'కోమలి' సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన ప్రదీప్ రంగనాథన్ 'లవ్ టుడే'తో హీరో గానూ ఎంట్రీ ఇచ్చాడు. తమిళ్‌లో వచ్చిన 'లవ్ టుడే' సినిమా తెలుగులోనూ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. లవ్ టుడే తర్వాత కాస్త గ్యాప్ తీసుకుని 'డ్రాగన్' సినిమాతో ప్రదీప్ మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. డ్రాగన్ సినిమాలో హీరోగా నటించిన ప్రదీప్ దర్శకత్వ బాధ్యతలను మరొకరికి అప్పగించాడు. ఇటీవల విడుదలైన డ్రాగన్ సినిమా తమిళ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగులోనూ అదే టైటిల్‌తో విడుదలై మంచి స్పందన దక్కించుకుంది. త్వరలో హిందీలోనూ డ్రాగన్ సినిమా రూపొందబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఒక వైపు దర్శకుడిగా మరో వైపు హీరోగా వరుస సినిమాలు చేస్తున్న ప్రదీప్ రంగనాథన్‌తో తెలుగు నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాతలు ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం అందుతోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటిస్తూ స్వీయ దర్శకత్వంలో ఒక సినిమాను రూపొందించబోతున్నాడని సమాచారం అందుతోంది. ఇప్పటి వరకు ఈ సినిమా గురించి అధికారికంగా ప్రకటన రాలేదు. అయినా కూడా సినిమాపై ఇండస్ట్రీ వర్గాల్లో పుకార్లు పెద్ద ఎత్తున షికారు చేస్తున్నాయి. డ్రాగన్ వంటి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్ కథతో ప్రదీప్ రంగనాథన్ మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో తెలుగు, తమిళ్‌లో ఒకేసారి రూపొందించబోతున్నట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' సినిమాలో నటిస్తున్న ప్రదీప్ రంగనాథన్ ఆ తర్వాత మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో సినిమాను మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయట. ఇప్పటికే నటీ నటుల ఎంపికతో పాటు ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా మొదలైందని తెలుస్తుంది. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో ప్రదీప్




రంగనాథన్ నటించబోతున్న సినిమాలో ఒక హీరోయిన్‌గా ప్రేమలు ముద్దుగుమ్మ మమిత బైజు నటించబోతుంది. ఈమె కాకుండా మరో ఇద్దరు హీరోయిన్స్ సైతం ఈ సినిమాలో నటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. యూత్ ఆడియన్స్‌లో ఈమధ్య ప్రదీప్ రంగనాథన్‌కి మంచి క్రేజ్ ఉంది. అందుకే భారీ మొత్తంలో పారితోషికం ఇచ్చి మరీ మైత్రి వారు ఆయనతో సినిమాకు సిద్ధం అయ్యారని తెలుస్తోంది. తెలుగులో పాటు తమిళ్‌లోనూ ఒకేసారి ఈ సినిమాను నిర్మించడం ద్వారా అక్కడ ఇక్కడ డబుల్ ప్రాఫిట్ దక్కించుకోవాలని మైత్రి వారు ప్లాన్ చేస్తున్నారట. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు అందుకోని ఆఫర్‌ను మైత్రి వారి నుంచి ప్రదీప్ అందుకున్నారని ఇండస్ట్రీ వర్గాల టాక్. అసలు విషయం ఏంటి అనేది తెలియాల్సి ఉంది. వీరి కాంబో మూవీ ఇదే ఏడాదిలో పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయి. త్వరలోనే అధికారికంగా ప్రకటన రానుంది.

# ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో


కన్ను గీటి, ముద్దుగన్ను పేల్చి ఓవర్ నైట్‌లో జాతీయ స్థాయిలో సెలబ్రెటీ అయిన ప్రియా ప్రకాష్ వారియర్ తాజాగా 'నిలవుకు ఎన్ మెల్ ఎన్నడి కోబం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధనుష్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో ప్రియా ప్రకాష్ వారియర్ కీలక పాత్రలో నటించి మెప్పించింది. ఆ సినిమాతో పాటు విష్ణు ప్రియ అనే కన్నడ మూవీలోనూ నటించింది. ఆ మధ్య ఈ అమ్మడి కెరీర్ కాస్త డల్‌గా సాగింది. కానీ ఇప్పుడు పరిస్థితి వేరుగా ఉంది. ఈ ఏడాదిలో ఇప్పటికే రెండు సినిమాలతో వచ్చిన ప్రియా ప్రకాష్ వారియర్ మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ప్రియా ప్రకాష్ వారియర్ తెలుగులోనూ పలు సినిమాల్లో నటించింది. చెక్, ఇష్క్ సినిమాల్లో నటించింది. కానీ ఆ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడటంతో తెలుగులో పెద్దగా ఆఫర్లను ఈ అమ్మడు సొంతం చేసుకోలేక పోతుంది. పవన్ కళ్యాణ్ బ్రో సినిమాలో కీలక పాత్రలో నటించడంతో పాటు మరికొన్ని సినిమాల్లో చిన్న పాత్రల్లో కనిపించింది. టాలీవుడ్‌లో ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో గుర్తింపు దక్కడం లేదు. కానీ సోషల్ మీడియాలో ఈమె షేర్ చేసే అందమైన ఫోటోల కారణంగా తెలుగు రాష్ట్రాల్లోనూ మంచి ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇంత అందమైన అమ్మాయికి ఎందుకు తెలుగులో ఆఫర్లు రావడం లేదని కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేసే ప్రియా ప్రకాష్ వారియర్ తాజాగా ఎల్లో డ్రెస్‌లో కనిపించి అందరి దృష్టిని ఆకర్షించింది. సాధారణంగా ఎల్లో ఎల్లో డర్టీ ఫెల్లో అంటారు... కానీ ఈ ఫోటోల్లో ప్రియా ప్రకాష్ వారియర్‌ను చూస్తూ ఉంటే దాన్ని మార్చి ఎల్లో ఎల్లో బ్యూటీ ఫెల్లో అనాలి అనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి అందమైన ఫోటోలను షేర్ చేసినప్పుడు మరో ఐదు పది సంవత్సరాల పాటు ఇండస్ట్రీలో ప్రియా వారియర్ ఉంటుంది, ఆమె కచ్చితంగా ముందు ముందు తెలుగులోనూ మంచి సినిమాల్లో నటించే అవకాశాలు దక్కించుకుంటుంది అంటున్నారు. తమిళ్ సినిమాల్లో క్రమం తప్పకుండా ఆఫర్లు వస్తున్నాయి. ఇండస్ట్రీలో ఈమె చేసిన సినిమాలు, చేస్తున్న సినిమాల విషయం పక్కన పెడితే భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు ఈమె నుంచి వచ్చే అవకాశం ఉందని, హిందీలోనూ ఈమెకు మంచి ఆఫర్లు వస్తాయనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు.



# 'ఆర్య' సినిమాతో ప్రభాస్ కనెక్షన్ ఏంటో తెలుసా?

సినిమా ఇండస్ట్రీలో చాలా సినిమాల కథల వెనుక ప్రత్యేకమైన కథలు ఉంటాయి. సూపర్ హిట్ అయిన సినిమాల కథల గురించి కథలు కథలుగా చెప్పుకోవడం మనం చూస్తూ ఉంటాం. స్టార్ హీరోలు వదిలేసిన కథను మరో హీరో కమిట్ కావడం, ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడం మనం అప్పుడప్పుడు చూస్తూనే ఉంటాం. పవన్ కళ్యాణ్ నో చెప్పిన మూడు నాలుగు కథలు రవితేజ వద్దకు వెళ్లాయని, వాటికి ఓకే చెప్పిన రవితేజ సూపర్ హిట్ అందుకున్నాడని రెగ్యులర్‌గా మనం వింటూనే ఉంటాం. ఇంకా ఇండస్ట్రీలో చాలా మంది హీరోలు సైతం ఏదో ఒక సమయంలో మంచి కథలను మిస్ అయ్యారు, భవిష్యత్తులోనూ ఏదో కారణం వల్ల మిస్ అవుతారు. ఇప్పుడు ఈ విషయం ఎందుకు అంటే... అల్లు అర్జున్ కెరీర్‌లో చాలా స్పెషల్ మూవీస్ కొన్ని ఉంటాయి. ఆ కొన్నింటిలో ఆర్య సినిమా ఒకటి అనడంలో సందేహం లేదు. సుకుమార్ దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఆర్య సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆర్య సినిమా వల్లే బన్నీ ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాడని అంటారు. ఆ విషయాన్ని అల్లు అర్జున్ సైతం పలు సందర్భాల్లో అన్నారు. సుకుమార్‌తో బన్నీ చేయడం వల్లే తన కెరీర్ నిలదొక్కుకుందని అంటాడు. అలాంటి ఆర్య కథ మొదట అల్లు అర్జున్ వద్దకు కాకుండా ప్రభాస్ వద్దకు వెళ్లిందట. ప్రభాస్ కి ఆర్య కథ నచ్చిందట, కానీ వన్ సైడ్ లవ్ స్టోరీ కావడంతో ఆలోచనలో పడ్డాడట. యూత్‌కి వన్ సైడ్ లవ్ ఎంత వరకు ఎక్కుతుందో అనే అనుమానంతో ప్రభాస్ ఆ రోజు ఆర్య కథను సున్నితంగా తిరస్కరించాడట. దిల్ రాజు స్వయంగా సుకుమార్‌ను తీసుకు వెళ్లి ప్రభాస్‌కి ఆర్య కథ వినిపించారని, కొన్ని రోజుల చర్చల తర్వాత ప్రభాస్ నో చెప్పారని సమాచారం. అల్లు అర్జున్ ఆ సమయంలో సినిమా కథ కోసం ఎదురు చూస్తూ ఉన్నాడట. అల్లు అర్జున్ కి ఆర్య కథ సెట్ అయ్యేనా అని అల్లు అరవింద్ అనుమానం వ్యక్తం చేశారని, చివరకు ఓకే చెప్పడంతో సుకుమార్ ఆర్య సినిమాను మొదలు పెట్టారట. ఆర్యను ప్రభాస్ చేసి ఉంటే ఎలా ఉండేది అంటూ అప్పట్లో కొందరు మాట్లాడుకుంటూ ఉండే వారు. ఏ కథ ఎవరికి రాసి పెట్టి ఉంటే వారి వద్దకు చేరుతుందని అంటారు. ఆర్య కథ బన్నీ వద్దకు చేరింది. ఆర్య సూపర్ హిట్ కావడంతో సుకుమార్, అల్లు అర్జున్ కాంబినేషన్‌లోనే ఆర్య 2 సైతం వచ్చిన విషయం తెల్సిందే. భవిష్యత్తులో ఆర్య 3 సైతం తీసుకు వస్తానని సుకుమార్ ఒకటి రెండు సార్లు చెప్పుకొచ్చారు. ఆ సమయంలో ఆర్య సినిమాను కాదన్న ప్రభాస్ మరో సినిమాని కమిట్ అయి తాను మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాడు. కనుక ఆర్య సినిమా వదిలేశాను అనే అసంతృప్తి ఎప్పుడూ ప్రభాస్‌కి ఉండదు. ప్రభాస్, అల్లు అర్జున్ ఇప్పుడు ఇద్దరూ పాన్ ఇండియా స్టార్స్ అనే విషయం తెల్సిందే. ఇద్దరి సినిమాలు పాన్ ఇండియా రేంజ్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ పోటీ పడుతున్నాయి. ఆర్య చేతులు మారినప్పటికీ వీరిద్దరు మంచి స్నేహితులు.. ఇప్పటికీ వీరి స్నేహం కొనసాగుతూ ఉంటుంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**